తెలుగు దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
మంగళవారం । 26 । నవంబర్ । 2024 । పేజీలు : 23



## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న సినీ నటి కవిత



హనుమకొండ, నవంబర్ 25, మేజన్ న్యూస్ సూర్య: శ్రీ భద్రకాళి అమ్మవారి దేవాలయాన్ని సోమవారం సినీ నటి కవిత సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.





## లగచర్లకు రేవంత్ వెలితే
# ఉరికించి ఉరికించి కొట్టేటోల్లు

- తొలి అడుగు మానుకోటే
- నాడు ఉద్యమంలో...నేడు మానుకోట మహాధర్నా
- లగచర్ల గిరిజనుల భూములు సిఎం అల్లునికి అర్ఙం ఇచ్చుటకే..
- గిరిజనులకు కష్టమొస్తే కాకి సైన్యమై కదులుతాం
- తండాలు గ్రామ పంచాయతీ, పోడు భూములకు పట్టాలు
- సిఎం రేవంత్ పై కేటిఆర్ ఘాటు విమర్శలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): సీఎం రేవంత్ రెడ్డి లగచర్ల కు వెళ్లితే ఉరికించి ఉరికించి కొట్టే వారని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కొడంగల్లోని లగచర్లలో గిరిజన రైతులపై జరిగిన దాడిని నిరసిస్తూ, జైలు జీవితాన్ని అనుభవిస్తున్న ముప్పై మంది గిరిజన రైతులకు సంఘీభావం గా బీఆర్ఎస్

మిగతా 2లో..

## కొలువుదీరిన కమలాపూర్
# నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గం



- ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్
- మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు
- మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి
- ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మార్కెట్ కమిటీ దే

కమలాపూర్ నవంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా కమలాపూర్ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా తౌటం ఝూన్సీ రాణి రవీందర్, వైస్ చైర్మన్ గా దేశిని ఐలయ్య కొలువు దీరారు. వారితో జిల్లా వ్యవసాయ అధికారి సోమవారం మార్కెట్ యార్డులో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా

మిగతా 3లో..

---

## ఢిల్లీలో జరిగే 16వ ఆర్థిక సంఘం సమావేశానికి మేయర్ సుధారాణి



2 లో

## అమ్మాయి కోసం తల పగలకొట్టుకున్న యువకుడు

2లో..



3 లో

కార్తీక చివరి సోమవారం కోటగుళ్లలో
# భక్తుల కోలాహలం

- ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తహసిల్దార్ అంబటి రజిత, ఎస్ఐ సాంబమూర్తి దంపతులు
- గణపేశ్వరునికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ

## ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేయాలి
ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ



2 లో

# లగచర్ల కు రేవంత్ వెలితే ఉరికించి ఉరికించి కొట్టేటోల్లు

-అడ్డొచ్చిన ప్రతిఒక్కరికి మానుకోట రాళ్ల రుచి తెలుసు

-కేటిఆర్ కు మహబూబాబాద్‌లో స్వాగతం పలికిన భారాస జిల్లాఅధ్యక్షురాలు మాలోత్ కవిత

-మాట్లాడ్డానికి సమయం ఇవ్వని సిఎం

-గెలిపించిన ప్రజలను మోసం చేస్తున్న సిఎం

-బిఆర్ఎస్ హయాంలో ఆరు శాతం రిజర్వేషన్, పదిశాతం

-రాష్ట్రమంతటా ఆందోళనలు

-ఆరు గ్యారంటీ లు .. ఏమైనై రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలె

రాళ్లతో కొడుతమంటరా

ఇక్కడ ఉన్నది కేసిఆర్ దళం

-మానుకోట రాళ్ల గురించి మాకు చెబుతారా

-మహా ధర్నాలో గర్జించిన గులాబీ దండు

-ధర్నా మహా సక్సెస్

-సిఎం రేవంత్ పై కేటిఆర్ ఘాటు విమర్శలు



మొదటి పేజీ తరువాయి..

ఆధ్వర్యంలోమానుకోట సోమవారం మహాధర్నాను నిర్వహించారు.జిల్లా కేంద్రంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించారు. బీఆర్ఎస్ ధర్నాకు తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన అనుమతినిచ్చింది. హైదరాబాద్ నుంచి మహబూబాబాద్కు కొత్తగూడెం (పోచంపల్లి గీ రోడ్), చౌటుప్పల్, చిట్యాల, నార్కట్పల్లి, అర్వపల్లి , మరిపెడ బంగ్లా మీదుగా ధర్నాకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేరుకున్నారు. బిఆర్ఎస్ మహబూబాద్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత కేటిఆర్ కు ఘనస్వాగతం పలికారు.ఈ సంధర్భంగా కేటిఆర్ మాట్లాడుతూ మూడు వేల ఎకరాల లగచర్ల గిరిజనుల భూములను లాక్కునేది అల్లునికి అర్ణమిచ్చేందుకేనని అన్నారు. ఈ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ పాలనఅల్లుడు, అదాని, అన్నలు, తమ్ములకోసంసాగుతుందని ఆయన ఎద్దేవా చేశారు.పద్నాలుగేళ్ళ కిందటి మానుకోట ఆనాడు తెలంగాణ ఉద్యమం లో పెద్ద మలుపుకు నాంది పలికిందని ఆయన అన్నారు. మానుకోటలో ధర్నా ఆవశ్యకత ను కెటిఆర్ వివరిస్తూ తొమ్మిది నెలలు గా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలంలో ఎస్సీ ఎస్టీ బీసీ చిన్న,సన్నకారు,పేద రైతులకు చెందిన భూములను పార్మావిలేజ్ కోసం ప్రభుత్వం కార్యాచరణ రూపొందించాలని చూస్తుంటే అక్కడి గిరిజనులనుతిరుగు బాటు చేస్తున్నారని ఆయన అన్నారు.ఆందోళన చేస్తున్నా వారిని పట్టించుకోకుండా సిఎం రేవంత్ రెడ్డి ఎక్కే విమానం,దిగే విమానం తప్ప మరేది లేదని ఆయన స్పష్టం చేశారు.28సార్లు డిల్లీకి పోయి ఇరవై ఎనిమిది రూపాయలు తేలేదని ఆయన అన్నారు.మొన్న లగచర్ల లో రైతులు అధికారులకు నిరసన వ్యక్తం చేశారు





.కానీ సిఎం రేవంత్ రెడ్డి అక్కడికి వెళితే ఉరికిచ్చి కొట్టేటోళ్ళని ఆయన అన్నారు. స్వంత నియోజకవర్గం లోనే తిరుగుబాటునెదుర్కుంటున్న సిఎం రేవంత్ రెడ్డి కి గిరిజన సామాజిక వర్గం తగిన బుద్ధి చెబుతారన్నారు. భారతదేశం రైతులు ఆందోళన చేస్తే ప్రధాని నల్లచట్టాలు వెనక్కి తీసుకోక తప్పలేదని ఆయన అన్నారు.ఇప్పుడు నియంతృత్వ కాంగ్రెస్ పాలన లో ఎస్సి,ఎస్టి భూములు లాక్కుంటున్న కొత్త నియంత సిఎం రేవంత్ కు గ్రామాల్లో ఓట్లతో బుద్ధి చెప్పి ఉరికించాలని ఆయన అన్నారు. ఓట్లు వేసి గెలిపించిన లగచర్ల భూ నిర్వాసితులకు కనీసం మాట్లాడే సమయం ఇవ్వకుండా సిఎం రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని, మానుకోటలోనే కాదు




రాష్ట్ర మంతటా ఆందోళనలు చేస్తామన్నారు.గిరిజనులకు చిన్న కష్టమొచ్చినా కాకి సైన్యమై కదులుతామని ఆయన అన్నారు. ఆరు హామీలు,నూరు రోజులు ఏమైనయో గల్లీ గల్లీ తిరిగిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సమాధానం చెప్పాలన్నారు.బోనస్ భోగస్ అయిందని, మహిళలకు ఇస్తామన్న తులం బంగారం,మహాలక్ష్మి అని మహారాష్ట్ర లో అంటే మంగళం పాడారని ఆయన అన్నారు.పచ్చిలంగా మాటలు మాట్లాడుతున్న సిఎం రేవంత్ రెడ్డి ని నమ్మకుండా మహారాష్ట్ర చైతన్యమై అక్కడి ప్రజలు బుద్ధి చెప్పారని ఆయన అన్నారు.మానవ హక్కుల కమిషన్ కే కన్నీళ్ళు వస్తుంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు గిరిజన బిడ్డల కష్టాలు కనపడటం లేదని, ఒక్క కన్నీటి చుక్క రావట్లేదని ఆయన అన్నారు.నాడు యావత్ గిరిజన బిడ్డల ఆకాంక్ష మేరకు ఆరు శాతం ఉన్న గిరిజన రిజర్వేషన్ పదిశాతం చేసిన ఘనత కెసిఆర్ కాదా అని ప్రశ్నించారు.తండాలను, గ్రామ పంచాయతీలుగా పోడు భూములకు పట్టాలిచ్చిన ఘనత కెసిఆర్ దే నని ఆయన అన్నారు.భారతదేశంలో ఎలా రైతులతోనే పెట్టుకున్నాడు రేవంత్ రెడ్డి చిన్న, సన్నకారు, బక్క చిక్కిన రైతుల ప్రాణాలతోని జులుం చేస్తున్నాడుని అన్నారు. జైల్లో పెట్టిన 30 మంది రైతులకోసం మానుకోటలోని మహా ధర్నా కోసం గిరిజన, బీసీ, దళిత మా ఆడబిడ్డల రైతుల కోసం డిజిపి కి ఫోన్ చేస్తే లగచర్లలో అయిపోయిందని మానుకోటలో పర్మిషన్ ఎందుకుని అన్నాడన్నారు,ఒక్కమానుకోట లోనే కాదు రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రంలో అవసరమైతే ఎక్కడ ఎక్కడైతే బీద, గిరిజన, దళిత రైతులు, బలహీన వర్గాలు ఉన్నారో మొత్తం 119 నియోజకవర్గాల అవసరమైతే కొడంగల్ బక్క చిక్కిన రైతుల కోసం, తప్పకుండా బిఆర్ఎస్ పార్టీ ధర్నా చేసి కదం తొక్కి కదులుతుందని మీ ప్రభుత్వాన్ని కూకటి వేళ్ళతో పగిలించే దాకా వదిలిపెట్టమని అన్నారు.రాబోయే కాలంలో బిఆర్ ఎస్ అంటే భారత రాష్ట్రసమితి గాకుండా, బంజారా రాష్ట్ర సమితి గా పనిచేస్తుందని ఆయన అన్నారు.మానుకోటకు తాను వస్తే రాళ్ళతో కొడుతానన్న ఎమ్మెల్యేలు, నాడు తెలంగాణ కు అడ్డుపడిన ప్రతి ఒక్కరికి మానుకోట రాళ్ళ పౌరుషం తెలుసని ఆయన అన్నారు.తాముఎవ్వరికి భయపడబోమని,ఇక్కడ ఉందికెసిఆర్ దళమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీతక్కెళ్ళపల్లి రవీందర్ రావు, మాజి మంత్రులు గుంట కండ్ల జగదీష్వర్ రెడ్డి, రెడ్యానాయక్, పాడి కౌశిక్ రెడ్డి,ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, శంకర్ నాయక్,నన్నపనేని నరేందర్,హరిప్రియ,బాల్కసుమన్ ,రాజయ్య,బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్,బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు బానోత్ రవికుమార్,మాజి జెడ్పి చైర్మన్ బిందు, మున్సిపల్ చైర్మన్ లు రాం మోహన్ రెడ్డి,గుగులోత్ సింధూర కుమారి,మాజి గ్రంథాలయా సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, తదితరులు ఉన్నారు.

## ఢిల్లీలో జరిగే 16వ ఆర్థిక సంఘం సమావేశానికి మేయర్ సుధారాణి

వరంగల్ టౌన్, నవంబర్ 25 ,మేజర్ న్యూస్ సూర్య: నేడు (మంగళ వారం) ఢిల్లీలో జరగనున్న 16వ ఆర్థిక సంఘం సమావేశానికి హాజరు కావాలని 16వ ఆర్థిక సంఘం ఆహ్వానం అందిన మేరకు నగర మేయర్ గుండు సుధారాణి సోమవారం నగరం నుండి ఢిల్లీ కి బయలుదేరి వెళ్లారు. మంగళవారం (నేడు) ఢిల్లీలో 16 వ ఫైనాన్స్ కమిషన్ 10 లక్షల కంటే తక్కువ జనాభా గల నగరాల కేటగిరీకి చెందిన నగరాల జాబితాలో నగరం నుండి మేయర్ ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భం గా నగరం లో వివిధ పథకాల కింద చేపట్టబడి కొనసాగుతున్న అభివృద్ధి పనుల స్థితి గతులు, పురోగతిని మేయర్ వివరించడం తో పాటు నగరాభివృద్ధి కి అవసరమైన నిధుల గురించి మేయర్ ఆర్థిక సంఘానికి నివేదించనున్నారు.



## అమ్మాయి కోసం తల పగలకొట్టుకున్న యువకుడు

వరంగల్ టౌన్ నవంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ ఎంజీఎం చౌరస్తాలో ఓ యువకుడు, ప్రేమించిన అమ్మాయి మోసం చేసిందని గోడకు కొట్టుకొని తల పగలకొట్టుకున్నాడు. ఎవరు చెప్పినా వినక పోవడంతో, అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పట్టుకొని కౌన్సిలింగ్ ఇచ్చి, వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

## గుండె పోటు తో పిఎసిఎస్ చైర్మన్ సతీమణి మృతి

### నివాళులర్పించిన మాజీమంత్రి



రాయపర్తి,నవంబర్ 25 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాయపర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కుందూరు రామచంద్రా రెడ్డి సతీమణి కుందూరు వెంకటలక్ష్మి సోమవారం హన్మకొండ లో వారి స్వగృహం లో గుండె పోటుతో మరణించగా వారి పార్థివా దేహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జీనుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,బి ఆర్ ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి ఫిర్యాదులను
# సత్వరమే పరిష్కరించాలి

**దివ్యాంగ వ్యక్తి నుండి నేరుగా దరఖాస్తు తీసుకున్న కలెక్టర్**

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



ములుగు, సూర్య ప్రతినిధి నవంబర్ 25 (మేజర్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 31 ఫిర్యాదులు అందాయి. దరఖాస్తు ఇచ్చేందుకు వచ్చిన ఒక దివ్యంగుడి నుండి నేరుగా కలెక్టర్ ఫిర్యాదు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ ఎన్. గోపాల్ రావు, సిపిఓ ప్రకాష్, డిడి పోచం, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సి కార్పొరేషన్ ఈడి తుల రవి, డిఈఓ పాణినీ, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన కమలాపూర్
# నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గం




మొదటి పేజీ తరువాయి..

తౌటం ఝాన్సీ రాణి రవీందర్, వైస్ చైర్మన్ దేశినీ ఐలయ్య, పాలకవర్గ సభ్యులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఝాన్సీ రాణి చైర్మన్,ఐలయ్య వైస్ చైర్మన్ గా హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ బాబు సహకారంతో నియమించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అనేక కార్యక్రమాలు చేపట్టిందని రైతులకు రైతు భరోసా పై కొండలు ,గుట్టలు ,ప్లాట్ లకు కాకుండా నిజమైన రైతులకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం సబ్ కమిటీ వేసిందని తెలిపారు. సబ్ కమిటీ నుండి నివేదిక రాగానే రైతు భరోసా ఇస్తామన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 2 లక్షల రైతు రుణమాఫీ చేసిందని రాని వారికి కుటుంబ నిర్ధారణ జరిగిన వెంటనే రుణమాఫీ చేస్తామన్నారు. 2 లక్షలకు పైగా రుణం తీసుకున్న వారికి పై డబ్బులు కడితే 2 లక్షల వరకు రుణమాఫీ జరుగుతుందన్నారు. రైతులకు సన్న వడ్ల కి బోనస్ గా 500 రూపాయలు ఇస్తున్నామని రైతుల ఖాతాలో బోనస్ డబ్బులు జమ అవుతున్నాయని స్పష్టం చేశారు. రైతులకు సంబంధించి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని పేర్కొన్నారు. కాళేశ్వరం కట్టిన తరువాతనే నీళ్లు, పంటలు అన్న మాదిరిగా బిఆర్ఎస్ పార్టీ చేస్తుందని కాళేశ్వరం నీళ్లు లేకున్నా రికార్డు స్థాయిలో ధాన్యం వస్తుందన్నారు. రైతులకు ఎక్కడ కరెంటు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ అందిస్తున్నాం అన్నారు. ఎవరికైనా రాకపోతే మండల ఆఫీస్ లో పిర్యాదు చేయాలన్నారు. హుజురాబాద్ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని అలాగే



గురుకుల పాఠశాలలో 40 శాతం మెస్ ఛార్జీలు,కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు అన్ని అమలు చేసి తీరుతుందన్నారు. 10 ఏళ్లలో కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బిఆర్ఎస్ ఇచ్చిన హామీలు ఎన్ని? ఎన్ని అమలు చేశారని ప్రశ్నించారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. 11 నెలల్లో 50 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. మరిన్ని ఉద్యోగాలు భర్తీ చేయడం కోసం కసరత్తు చేస్తున్నామని అన్నారు. తాను రైతు బిడ్డగా,మార్క్ ఫెడ్ చైర్మన్ గా  చేశానని రైతుల సమస్యలు అన్ని తెలుసని రైతులకు అండగా ఉంటానని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చరణ్ పటేల్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బాలసాని రమేష్, పోడేటి బిక్షపతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్తీక చివరి సోమవారం కోటగుళ్లలో భక్తుల కోలాహలం

**ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తహసిల్దార్ అంబటి రజిత, ఎస్ఐ సాంబమూర్తి దంపతులు**

**గణపేశ్వరునికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ**

**మహిళల దీప దానాలు**






గణపురం (రూరల్) నవంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: కార్తీకమాసం చివరి సోమవారం కోట గుళ్లకు భక్తులు పోటెత్తారు. ఉదయం గణపతి పూజతో అర్చకులు జూలపల్లి నాగరాజు కార్యక్రమాలు ప్రారంభించగా తాసిల్దార్ అంబటి రజిత, సిసిఎస్ ఎస్ఐ మచ్చ సుచరిత సాంబమూర్తి దంపతులు రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నందీశ్వరుడు తులసి కోట, నాగదేవుని వద్ద దీపాలను వెలిగించి దీపదానాలు చేశారు.



రుద్రాభిషేకం అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారిని పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాల అనంతరం తాసిల్దార్ అంబటి రజిత, ఎస్ఐ సాంబమూర్తి సుచరిత దంపతులకు అర్చకులు నాగరాజు శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



## డేటా ఎంట్రీ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, నవంబర్ 25, మేజర్ న్యూస్: డేటా ఎంట్రీ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మీడియా కేంద్రం, జీ6, జీ5,ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన బచ్చన్నపేట, నర్మేట, దేవరుప్పుల మండలాల సమగ్ర ఇంటింటి సర్వే డేటా ఆన్ లైన్ కంప్యూటరీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. సర్వర్ పనితీరు గురించి సంబంధిత అధికారులని ఆడిగి తెలుసుకున్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఆన్లైన్ నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించిన అదనపు కంప్యూటర్ లను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు.డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు చేయరాదన్నారు. ప్రతి కుటుంబం సమగ్ర వివరాలను క్షుణ్ణంగా, సజావుగా నమోదు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట ఈ– డిస్ట్రిక్ట్ మేనేజర్ గౌతమ్, పాల్గొన్నారు.

# చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులపై సమీక్ష

### ప్రత్యేక అధికారి కృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ నవంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య:చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులపై ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణా రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. సోమవారం ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణా రెడ్డి , జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నేతృత్వంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవె న్యూ, ఇరిగేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, విద్యుత్, మెగా ప్రాజెక్టు అధికా రులతో కలిసి పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన 60 వేల మెట్రిక్ టన్నుల ఇసుక సరఫరాకు ఇరిగేషన్ శాఖ అధికారుల ప్రతిపాదనలు మేరకు తక్షణమే అనుమతులు ఇవ్వాలని సూచించారు. ఇసుక రవాణా లో వే బిల్స్, ట్రాన్సిట్ ఫారాలు





జారీ చేయాలని తెలిపారు. ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలు త్వరితగతిన పంపించాలని తెలిపారు.ప్రాజెక్టు పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదికలను సమర్పించాలని, సమన్వయం లోపం లేకుండా కార్యాచరణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయం, పనుల ప్రాముఖ్యతను ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశం చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో వేగం పెంచడానికి కీలకమని తెలిపారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఇరిగేషన్ ఈ ఈ యాదగిరి, మైనింగ్ ఏడి జయరాజ్, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్హార్ నాయక్, ఆర్డిఓ మంగిలాల్, మెగా ప్రాజెక్టు ఏజిఎం వైవి రావు, పాషా తదితరులు పాల్గొన్నారు.

## పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

రాయపర్తి, నవంబర్ 25 (మేజర్ న్యూస్ సూర్య):రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గన్నారం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలోవారు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,రైతులను రాజు ను చేయడమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు.రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాచర్ల ప్రభాకర్,భూక్యా సమ్మయ్య,రెంటాల గోవర్ధన్ రెడ్డి,మాౌదాటి సుదర్శన్ రెడ్డి,కళ్యాణ్ గౌడ్,జలగం యాకయ్య, గ్రామ పార్టీ



అధ్యక్షులు చిట్టే ఎల్లేష్, అబ్బరబోయిన సారంగం,సిసి దేవేంద్ర,సిఏ జలాగౌఅశోక్, మరియు స్థానిక నాయకులు యాకయ్య రాజు,శీను, నాగరాజు, సంపత్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

### -జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

### -ఆకస్మికంగా తనిఖీలు చేపట్టిన కలెక్టర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 25 మేజర్ న్యూస్(సూర్య): వసతి గృహాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు.సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా పరిషత్ హై స్కూల్, అంగన్వాడీ కేంద్రం, జామండ్లపల్లి, ఆశ్రమ హై స్కూల్ బాలికలు, ముత్యాలమ్మగూడెం, టీజీ డబ్ల్యూ ఆర్ఐఈఎస్,లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా




విద్యార్థులతో ముచ్చటించారు. వారికి మెనూ ప్రకారం అందుతున్న వివరాలను, ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.డైనింగ్ హాల్, క్లాస్ రూమ్లు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను స్వయంగా తనిఖీ చేశారు.పిల్లలకు స్వచ్ఛమైన రుచికరమైన ఆహారం అందించాలని ఆహారం వన్డే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలన్నారు. స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, నిరంతరం విద్యుత్




అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థినీ, విద్యార్థుల యొక్క వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి,వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు.షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి



సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు.వసతి గృహాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వార్డెన్లు, ప్రిన్సిపల్లు ,ఆర్ సి ఓ లు, నిత్యం గమనిస్తూ ఉండాలని, ప్రత్యేక అధికారులు కూడా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.కురవి మండల ప్రత్యేక అధికారి నరసింహస్వామి, కేజీ విబి, మోడల్ హై స్కూల్ నేరెడ, డోర్నకల్ ప్రత్యేక అధికారి నరసింహమూర్తి, డోర్నకల్లో వసతి గృహాలను పాఠశాలలను తనిఖీ చేశారు. ప్రత్యేక అధికారులు వసతి గృహాల నిర్వహణపై నిత్యం తనిఖీలు నిర్వహిస్తూ ప్రభుత్వ సూచనల ప్రకారం విద్యార్థిని విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.



## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ టౌన్, నవంబర్ 25 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు అదనపు కలెక్టర్ ఇన్చార్జ్ విజయలక్ష్మి, వరంగల్ ,నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమరాణి, డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి లతో పాల్గొని ప్రజల సమస్యల పైన వచ్చిన ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణి లో మొత్తం దరఖాస్తులు 107 రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యల పై వచ్చిన దరఖాస్తులకు ముందు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారం వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి సంబంధిత జిల్లా అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేయాలి

### ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ

హసన్పర్తి, నవంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): ఆర్థికంగా వెనుకబడిన ఆర్యవైశ్యుల అభ్యున్నతికి, సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధన కోసం జిల్లా సంఘాలు కృషి చేయాలని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం చింతగట్టు క్యాంపు వద్ద గల ఎన్టీఆర్ గార్డెన్లో ఆర్యవైశ్య సంఘం జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం నూతన జిల్లా కమిటీ చే ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షునిగా తోట సురేష్, ప్రధాన కార్యదర్శిగా దుడ్డ మోహన్ రావు, కోశాధికారిగా శ్రీరామ్ రవీందర్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా పద్మజ, యువజన విభాగం అధ్యక్షునిగా అడ్డగుడి సతీష్, ప్రధాన కార్యదర్శిగా సూర్యదేవర శ్రవణ్ కుమార్, కోశాధికారిగా యాంసాని వెంకటేష్ లచే ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్ర కార్యదర్శి వంగేటి అశోక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రేణిగుంట్ల గణేష్ గుప్త, ఇరుకుల్లా రామకృష్ణ, అగిరి వెంకటేష్, ఉప్పుల శారద, చక్కిలం రాజేశ్వరరావు, దుబ్బ శ్రీనివాస్, రఘు, మునిందర్, నాగభూషణం, శివకుమార్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామఎఅర్బన్, నవంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ





సందర్భంగా కలెక్టర్ ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని, పెండింగ్ లో ఉన్న మిగిలిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో 42 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసిల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, వాటి పరిష్కారంలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డిఆర్డిఓ వసంత, డిఈఓ రాము, జిల్లా పౌరసరఫరాల అధికారిణి సరస్వతి, డిబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డిఎఓ రామారావు నాయక్, డీపీఓ స్వరూప, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖలో సుధీర్ఘ సేవలు అందించిన స్కాంపర్ జాగిలం మృతి

### మందు పాతరల ఆచూకీలో కీలక సేవలు

### ఘనంగా నివాళులు అర్పించిన ఎస్పీ



ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 25 (మేజర్ న్యూస్): పోలీస్ శాఖలో ఆరు సంవత్సరాలపాటు సేవలు అందించి, భూమిలో పాతిపెట్టిన మందు పాత్రలను గుర్తించడంలో కీలక పాత్ర పోషించిన స్కాం పర్ అనే జాగిలం సోమవారం మృతి చెందింది. ఐఐటిపి మోయినాబాద్ నందు శిక్షణ అనంతరం 2018 సంవత్సరంలో ములుగు జిల్లాలో గల డాగ్ స్క్వాడ్ బృందంలో చేరి గత 06 సంవత్సరాలుగా మందు పాతరలు కనిపెట్టడంలో కీలక సేవలు అందించిన స్కాంపర్ అను జగిలా కిడ్నీల సమస్యతో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మరణించడం జరిగినది. జాగిలానికి జిల్లా ఎస్పి శబరిష్, ఇతర పోలీసు అధికారులతో కలిసి జాకారం నందు పోలీస్ శిక్షణ కేంద్రంలో పూలమాలవేసి నివాళులర్పించి గౌరవ లాంచనాలతో అంత్యక్రియలు జరిపించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం, ఆర్ఐ సంతోష్, ఆర్ఐ వెంకట్ నారాయణ, ఆర్ఐ తిరుపతిరెడ్డి, ఇతర ఆర్ఎస్ఐలు, డాగ్స్ స్క్వాడ్ బృందం పాల్గొన్నారు.



## రైస్ మిల్లర్లు సహకరించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ టౌన్ నవంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: దాన్యం కొనుగోలు, సిఎం ఆర్ విషయంలో జిల్లా రైస్ మిల్లర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లతో 2024- 25 దాన్యం సేకరణ, రైస్ మిల్లులకు రైస్ కేటాయింపు, అదనపు మిల్లింగ్ చార్జీల పై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమర్ధవంతంగా నిర్వహించుటకు కలెక్టర్ మిలర్లకు పలు సలహాలు సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు వచ్చిన ధాన్యం ఎఫ్ ఏ క్యూ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నదో లేదో పరిశీలించిన తర్వాత ఎటువంటి కోత విధించ కుండా దిగుమతి చేసుకోవాలని, ఈ విషయంలో ఏ మిల్లర్లైన అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా అట్టి మిలర్లపై చర్య తీసుకోవటంతో పాటు, అట్టి మిల్లును భవిష్యత్తు లో ఎటువంటి వ్యాపారం చేయకుండా రద్దు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీఓ ఉమారాణి పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ సంధ్యారాణి, పౌరసరఫరాల అధికారి కిష్టయ్య డి సి ఓ నీరజ, డిఎఓ అనురాధ మిలర్ల అధ్యక్షులు సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలోని వివిధ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్స్, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ మెనూ ప్రకారం తప్పనిసరిగా అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య జిల్లా అధికారులతో పాటు వివిధ రెసిడెన్షియల్ విద్యాసంస్థల అధికారులు, నిత్యవసరాలను సరఫరా చేసే సప్లయర్లను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని వెనుకబడిన తరగతులు, సాంఘిక సంక్షేమ, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం, అంగన్వాడి కేంద్రాలలో విద్యార్థులకు అందించే భోజనం అమలు తీరు, ఫుడ్ సేఫ్టీపై రెసిడెన్షియల్ విద్యా సంస్థల అధికారులతో పాటు ఆహార పదార్థాలను సరఫరా చేస్తున్న సరఫరాదారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా విద్యాసంస్థలకు వెజ్, నాన్ వెజ్ ఆహార పదార్థాలు ఏ విధంగా, ఎలాంటి ఆహార పదార్థాల సరఫరా, విద్యార్థులకు అందిస్తున్న విధానం గురించి సంబంధిత రెసిడెన్షియల్ గురుకులాల అధికారులను, ఆహార పదార్థాలను సరఫరా చేస్తున్న సరఫరా దారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఆహార పదార్థాలు, కూరగాయలు నాణ్యత పరంగా బాగా లేనట్లయితే తిరిగి పంపించాలన్నారు. విద్యార్థులకు అందించే భోజనం విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన భోజనాన్ని అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఆహార పదార్థాలకు సంబంధించి గడువు తేదీని చూసుకుని హాస్టల్ అధికారులు తీసుకోవాలన్నారు. కూరగాయలు తాజాగా ఉండేటట్టు చూసుకోవాలన్నారు. విద్యార్థులకు అందించే భోజనం విషయంలో ఎలాంటి తేడాలు వచ్చినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయా విద్యాసంస్థలకు సరఫరా చేసే వెజ్, నాన్ వెజ్ నాణ్యత ప్రమాణాలతో ఉండాలన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించకున్నా, సరైన ఆహార, వస్తు పదార్థాలను అందించకున్నా సంబంధిత సరఫరాదారులకు ముందుగా నోటీసులను ఇవ్వాలని, వారి పనితీరు బాగా లేకుంటే చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పాలు, గుడ్లు, పండ్లు ఎక్కడ కూడా సరఫరాలో ఇబ్బందులు లేకుండా విద్యార్థులకు అందే విధంగా చూడాలన్నారు. హాస్టళ్లకు విద్యాసంస్థలకు, ఆహార పదార్థాలు సరఫరా చేసే విషయంలో ప్రణాళికబద్ధంగా వ్యవహరించాల న్నారు. విద్యార్థులకు ఒకే రకమైన పదార్థాలను అందించకుండా మెనూ ప్రకారం ఆహారాన్ని అందించే విధంగా సరఫరాదారులు చూడాలని కలెక్టర్ అన్నారు.అనంతరం జిల్లాలోని వివిధ గురుకుల విద్యా సంస్థలు, హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని జిల్లా అధికారులు పరిశీలించగా వాటిపై అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పరిశీలించిన అంశాలను, తీసుకోవాల్సిన చర్యలను హాస్టల్స్ ను, ఇతర విద్యా సంస్థలను తనిఖీ చేసిన జిల్లా అధికారులు సంబంధిత వివరాలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, ఇతర విద్యా సంస్థలలో విద్యార్థులకు అందించే భోజనాన్ని నాణ్యత ప్రమాణాల ప్రకారంగా పరిశుభ్ర వాతావరణంలో ఏ విధంగా అందించ వచ్చు అనే అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వంట చేసే ప్రదేశం, ఆహార పదార్థాల నిల్వ, వంట పాత్రలు పరిశుభ్రత, భోజనం అందించే విధానం, తాగునీరు, తదితర అంశాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ విద్యార్థులకు అందించే భోజనం మెనూ వివరాలను వెల్లడించేలా బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని వివిధ గురుకులాలతోపాటు అంగన్వాడి, నాలుగు ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన భోజనం అందించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. భోజనం నాణ్యత ప్రమాణాలు, పరిశుభ్రత, తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించేలా సంబంధిత విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్, ప్రధానోపాధ్యాయులు, వంట వండే వారిని గైడ్ చేయాలని జిల్లా అధికారులకు సూచించారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు నిరంతరం తనిఖీ, పరిశీలన చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఆర్ఓ వై.వి. గణేష్, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, డీఈవో వాసంతి, జెడ్పి సీఈవో విద్యాలత, డిఆర్డిఓ మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణ రెడ్డి, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, జిల్లా పౌర సరఫరాల అధికారి కొమరయ్య, పౌరసరఫరాల శాఖ మేనేజర్ మహేందర్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, ఇతర శాఖల జిల్లా అధికారులతో పాటు జిల్లాలోని వివిధ విద్యాసంస్థల అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.



---

## భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి: కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి రూరల్ నవంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: భారత రాజ్యాంగ దినోత్సవం, ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలు అన్ని గ్రామ పంచాయితీలు, జిల్లాలోని అన్ని అమృత్ సరోవర్ వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నేడు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ దినోత్సవం, ప్రజాపాలన - ప్రజా విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహణ పై అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి అవుతున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన ప్రజా విజయోత్స వాలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామ పంచాయతీల్లో గుర్తించిన ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభించాలని తెలిపారు.భారత రాజ్యాంగ ఆమోదించిన రోజుకు గుర్తుగా ప్రతి సంవత్సరం నవంబర్ 26న దేశ వ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు, ఉపాధిహామీ పనులు ప్రారంభించాలని తెలిపారు.రాజ్యాంగ దినోత్సవ వేడుకలలో భాగంగా ప్రభుత్వ అధికారులతో సహా స్థానిక ప్రజల భాగస్వామ్యంతో అన్ని అమృత్ సరోవర్ సైట్లలో ప్రత్యేక వేడుకలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిపిఒ నారాయణరావు, ఆర్డిఒ మంగీలాల్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## 28న మహబూబాబాద్‌లో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహణ

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్25,మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ కేంద్రం లోని గిరిజన భవన్ లో నవంబర్ 28న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. సోమవారం ఐ.డి.ఓ.సి లోని సమావేశ మందిరంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.బ్రహ్మచారి ప్రత్యేక అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా నవంబర్ 28న రాష్ట్రం నుంచి జయ జయహే ప్రజా పాలన అనే కళా బృందం ప్రొఫెసర్.అలేఖ్య పంజాల, చైర్పర్సన్ సంగీత నాటక అకాడమీ, గారి సారథ్యంలో జిల్లాకు విచ్చేసి వివిధ కళా రూపాలలో ప్రభుత్వ కార్యక్రమాలు, గత సంవత్సర కాలంలో సాధించిన విజయాలను తెలుపుతూ కళా ప్రదర్శనలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అలాగే జిల్లాలో నవంబర్ 19వ తేదీ నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల జిల్లా కళాయాత్ర మూడు బృందాలుగా ఏర్పడి ప్రతిరోజు ఉదయం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు సంక్షేమ పథకాలపై ప్రచారం నిర్వహిస్తుందన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా కు విచ్చేసే కళాబృందానికి అవసరమైన ఏర్పాట్లను చూడాలని, అదే విధంగా కార్యక్రమం నిర్వహించే చోట సీటింగ్ అరేంజ్ మెంట్స్, వివిపి గ్యాలరీ, ప్రెస్ గ్యాలరీ, ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు, టాయి లెట్లు, వైద్య శిబిరాన్ని, ఫైర్ సేఫ్టీ ని, అవసరమైన బందోబస్త్ ను తదితర ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమానికి వచ్చే అతిథుల కోసం అని ఏర్పాట్లు పూర్తి చేసి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చెన్నయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసూదన్ రాజు, సి.పి.ఓ సుబ్బారావు, జిల్లా పౌరసంబంధాల అధికారి పి. రాజేంద్రప్రసాద్ జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్, డి.ఎం.సివిల్ సప్లై కృష్ణవేణి, జిల్లా వైద్యాధికారి డాక్టర్.జి. మురళీధర్, జిల్లా విద్యాధికారి డాక్టర్ ఎ.రవీందర్ రెడ్డి, ఇంటర్మీడియేట్ అధికారి మధు, మునిసిపల్ డి.ఈ ఉపేందర్, మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి, మేమ్పా అధికారి మొయినుద్దీన్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల వద్దకు ప్రజాపాలన




## తెలంగాణ సాంస్కృతిక సారథి నర్సంపేట టీం లీడర్ నెల్లుట్ల సుమన్

చెన్నారావుపేట నవంబర్ 25 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని అమీనాబాద్, లింగగిరి, ఎల్లాయగూడెం గ్రామాలలో ప్రజా పాలన, ప్రజా విజయోత్సవాల కళాజాత కళా ప్రదర్శన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ సాంస్కృతిక సారథి నర్సంపేట టీం లీడర్ నెల్లుట్ల సుమన్ మాట్లాడారు.ప్రజల వద్దకు ప్రజాపాలన ఫలాలు అందాయని అన్నారు. ఏడాది కాలంలోనే ప్రజలు ఎప్పుడు కని విని ఎరుగని అభివృద్ధిని సీఎం రేవంత్ రెడ్డి సర్కారు యుద్ధ ప్రాతిపదికన అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేయడం జరిగిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల భవిష్యత్తు కోసం, కుల మత బేదాలు లేకుండా సమానతను చాటి చెప్పడం కోసం సమాజంలో అందరు సమానమే అనేటువంటి గౌరవాన్ని పెంపొందించడం కోసం నూతనంగా రెసిడెన్షియల్ స్కూళ్లను, స్కిల్ యూనివర్సిటీలను, గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలను నిర్మించడం జరిగిందని అన్నారు. స్వయం కృషితో మహిళలు ఆర్థికంగా ఎదగాలని స్వయం సహాయక సంఘాల ద్వారా కుటీర పరిశ్రమలు నిర్వహించి వడ్డీలేని రుణాలు అందజేస్తూ మహిళా సాధికారత కోసం ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఏడాది పాలన విజయోత్సవాలపై కళాకారులు ఆటపాటల ద్వారా ప్రజలను చైతన్య పరచడం జరిగింది.

ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు తాళ్ల సునీల్, యోచన, పడిదం రాజేందర్, గాదెపాక బాబు, బరిగెల రవీందర్, మహిళలు, గ్రామ పుర ప్రముఖులు, పెద్దలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలి

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు, అడ్వకేట్ నందగిరి రజినీకాంత్

## టియుఎఫ్ పాదయాత్ర పోస్టర్ల ఆవిష్కరణ




చెన్నారావుపేట నవంబర్ 25 (సూర్య మేజర్ న్యూస్): తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు 27, 28వ తేదీలలో కరీంనగర్ నుండి వేములవాడ వరకు నిర్వహించే పాదయాత్ర పోస్టర్లను చెన్నారావుపేట మండల కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద సోమవారం మండల అధ్యక్షులు ఉప్పునూతుల, లింగమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అదితిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్ హాజరై పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు.ఈ నెల 27, 28వ తేదీల్లో జరిగే పాద యాత్రకు తెలంగాణ మలిదశ ఉద్యమకా రులందరూ తప్పక హాజరు కావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. జార్ఖండ్ తరహాలో ఉద్యమ కారులకు రూ.25 వేల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించాలని అలాగే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. అంతేకాక ప్రతి ఒక్క ఉద్యమకారుడికి కాంగ్రెస్ ప్రభుత్వం అండదండగా ఉండాలని కోరారు.అలాగే స్వామి వివేకానంద విగ్రహాన్ని తొలగించాలనే ప్రయత్నాలను ఉద్యమకారుల ఫోరం కండిస్తుందన్నారు. ఈకార్యక్ర మంలో కవులు కళాకారుల రాష్ట్ర కోకన్వీనర్ శ్రీనివాస్, ఉద్యమ కారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి కొడగాని రాజవీరు , జిల్లా మీడియా అధికార ప్రతినిధి నర్మెట్ట యాదగిరి, నర్సంపేట మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మాదాసి శ్రీనివాస్, గోనెల కరుణాకర్, మండల కార్యదర్శి శీలం రాజు, రజిత, తదితరులు పాల్గొన్నారు.

## మండలపార్టీ అధ్యక్షుడిని పరామర్శించిన కుడా చైర్మన్ ఇనగాల

గీసుగొండ నవంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రేస్ పార్టీ గీసుగొండ మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ తండ్రి శంకర్ రావు దశదిన ఖర్మ కార్యక్రమానికి వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హాజరై శంకర్ రావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలిపారు.కార్యక్రమంలో నాయకులు కొండేటి కొమురా రెడ్డి,దుపాకీ సంతోష్, దాసరపు సారయ్య,జన్ను రాజు, ఎండి జానీ,వజ్ర రాజు,తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ సిద్దేశ్వరాలయంలో భక్తుల ప్రత్యేక పూజలు

ప్రత్యేక అలంకరణలో శ్రీ సిద్దేశ్వరుడు



చెన్నారావుపేట నవంబర్ 25 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు బిక్షమయ్య శాస్త్రి, సాయి శాస్త్రి, గణేష్ శాస్త్రిలు శ్రీ సిద్దేశ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేక పూజలను నిర్వహించారు. సాయంత్రం వేళలో శ్రీ సిద్దేశ్వర ఆలయం ఆవరణలో 108 దీపాలను వెలగించి దీపోత్సవం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు.

## ధాన్యాన్ని తాలు లేకుండా చూసుకోవాలి

### చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ



చెన్నారావుపేట నవంబర్ 25 (సూర్య మేజర్ న్యూస్): ధాన్యాన్ని తాలు లేకుండా జల్లెడ పట్టాలని చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ అన్నారు. సోమవారం చెన్నారావుపేట పాత సొసైటీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు ధాన్యాన్ని తాలు లేకుండా జల్లెడ పట్టాలని అంతేకాకుండా 15 శాతం కంటే ఎక్కువగా తేమ లేకుండా చూసుకోవాలన్నారు. అలాంటి వారికే టోకెన్ ఇవ్వడం జరుగుతుందని సూచించారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రం ఇన్చార్జి మహమ్మద్ సలీం, అడుప ప్రదీప్, సిద్ధ చిరంజీవి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ నవంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య:ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యను పరిష్కరించాలని ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్





చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులు సత్వర పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు వారి వారి కార్యాలయ పరిధిలో ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం చాలా ముఖ్యమైనదని దరఖాస్తులు పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 54 మంది దరఖాస్తులు ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, ఆర్డిఓ మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి అర్జీల పరిష్కారానికి

## సత్వరమే చర్యలు తీసుకోవాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



హనుమకొండ, నవంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను కలెక్టర్ ప్రావిణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి లు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీల సత్వర పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 156 అర్జీలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జడ్పీ సీఈవో విద్యాలత, డిఆర్డీవో మేన శ్రీను, ఇతర జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షుడితో ఎమ్మెల్యే భేటీ

నర్సంపేట, నవంబర్ 25,సూర్య మేజర్ న్యూస్:స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను హైదరాబాద్ లోని ఆయన స్వగృహం లో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు వరంగల్ జిల్లా తాజా రాజకీయ పరిస్థితుల పై చర్చించుకున్నారు.ఈ కార్యక్రమంలో బొంపెల్లి దేవేందర్ పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన పథకం అమలును పర్యవేక్షించాలి

### సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఆన్లైన్ నమోదు ప్రక్రియలో వేగం పెంచాలి

### వారంలోగా డేటా ఎంట్రీని పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



జనగామ అర్బన్, నవంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలోని అన్ని పాఠశాలలు, వసతి గృహాలు, ఆసుపత్రుల్లో అందిస్తోన్న మధ్యాహ్న భోజన పథకం అమలును పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులందరితో సమీక్ష



సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై డేటా ఆన్లైన్ నమోదు ప్రక్రియలో వేగం పెంచాలని, అందుకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ ను ప్రణాళికాబద్ధంగా రూపొందించుకొని, ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, వారం లోగా నమోదు ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఎటువంటి అలసత్వం వహించరాదని, అవసరం మేరకు అదనంగా కంప్యూటర్ లను ఏర్పాటు చేయాలని, అదనపు డేటా ఎంట్రీ ఆపరేటర్ లను తీసుకోవాలని, ఈ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.అదే విధంగా జిల్లాలోని అన్ని పాఠశాలలు, వసతి గృహాలు, ఆసుపత్రుల్లో అందిస్తోన్న మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించేందుకు డిస్ట్రిక్ట్ ఫుడ్ సేఫ్టీ కమిటీ లను ఏర్పాటు చేశామని, అందుకు గాను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), (రెవెన్యూ) లతో కలిసి రెండు కమిటీలుగా (స్థానిక సంస్థలు) కమిటీలో డీపీఓ, డీఎం సివిఎస్, జెడ్పీ సీఈవో, జీసీడీఓ సభ్యులుగా ఉంటారని, (రెవెన్యూ) కమిటీలో డీఎల్పీఓ, డీసీఎస్ఓ, డిప్యూటీ జెడ్పీ సీఈఓ, జిల్లా కో-ఆర్డినేటర్ లు సభ్యులుగా ఉన్నారన్నారు. ఒక్కో కమిటీకి ఆరు మండలాల చొప్పున (స్థానిక సంస్థలు) కమిటీకి జనగామ, లింగాల ఘనపురం, బచ్చన్నపేట, నర్మేట, తరిగొప్పుల, రఘునాథపల్లి లను కేటాయించగా, (రెవెన్యూ) కమిటీకి పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల, జాఫర్గడ్, చిల్పూర్, ఘనపూర్ (స్టేషన్) లను కేటాయించామని వివరించారు.ఛటువంటి నిర్లక్ష్యం లేకుండా , మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును నిత్యం పర్యవేక్షించాలని తెలిపారు. సమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డీఆర్డీఓ వసంత, డీఈఓ రాము, డీపీవో స్వరూప, డీఏఓ రామారావు నాయక్, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానందుడికి భజరంగ్‌దళ్ పుష్పాంజలి!

## వివేకానందుడి బోధనలు యువతరానికి ఆదర్శం

### భజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివ రాములు



చెన్నారావుపేట నవంబర్ 25 (సూర్య మేజర్ న్యూస్): భారతదేశాన్ని జాగృతం చేయడమే కాకుండా, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచం నలుమూలలా చాటి చెప్పిన వేదాంత, యోగా, తత్వశాస్త్ర పితామహుడు స్వామి వివేకానందుడిని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని భజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివ రాములు పిలుపునిచ్చారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ లో ఉన్న స్వామి వివేకానందుడి విగ్రహాన్ని సోమవారం ఆయన సందర్శించి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా శివ రాములు మాట్లాడుతూ వివేకానందుడి ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరి పై ఉన్నదని అన్నారు. యువతరం చెడు ప్రభావాలకు లోను కాకుండా సన్మార్గంలో నడవాలని అన్నారు. భారతదేశాన్ని మరింత శక్తివంతంగా తయారు చేయడానికి యువకులు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. విశ్వాసం, నమ్మకం సడలిపోకుండా, భయాన్ని వీడనాడి లక్ష్యం చేరేవరకు ప్రయాణించాలని కోరారు. వివేకానందుడు చెప్పినట్లు మందలో ఉండకుండా వందలో ఒకడిగా ఉండేందుకు యువకులు ప్రయత్నించాలని శివ రాములు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భజరంగ్ దళ్ చెన్నారావుపేట తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తహసిల్దార్ ఫణి కుమార్ ను కలిశారు. చెన్నారావుపేట బస్టాండ్ సెంటర్ లో ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని కోరారు. వివేకానందుని విగ్రహం, ఆర్టీసీ బస్టాండ్ నిర్మించిన ప్రాంతాలతో పాటు ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించిన భూమిని కూడా అధికారికంగా సర్వే చేయించాలని తహసిల్దార్ కు విజ్ఞప్తి చేశారు. భూకబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమిని బయటికి తీయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భజరంగ్ దళ్ వరంగల్ జిల్లా కన్వీనర్ ఆదిత్య సాయి, విశ్వహిందూ పరిషత్ వరంగల్ జిల్లా సహ కార్యదర్శి మల్యాల రవి, నర్సంపేట డివిజన్ అధ్యక్షులు చొల్లేటి జగదీశ్వర్, సురక్ష ప్రముఖ్ చరణ్ పాల్గొన్నారు.

## కడెం తహసిల్దార్ సుజాత రెడ్డిని వెంటనే బదిలీ చేయాలి

### తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి



చెన్నారావుపేట నవంబర్ 25 (సూర్య మేజర్ న్యూస్): నిర్మల్ తహసిల్దార్ సుజాత రెడ్డిని వెంటనే బదిలీ చేయాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి అన్నారు. సోమవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిర్మల్ జిల్లా కడెం మండలంలో మండల గిర్దావర్ గా పనిచేస్తున్న తక్కన్న ఈ నెల 20వ తేదీన విధి నిర్వహణలో ఉండి పనిచేస్తున్నారు. ఒక్కసారిగా పక్షవాతంతో కుప్పకూలిపోయాడు.దీనికి గల కారణం తహశీల్దార్ సుజాతరెడ్డి ఒత్తిడే కారణమన్నారు. అంతే కాకుండా అక్కడ పనిచేస్తున్న ఇద్దరు గిర్ధావర్లలో ఒకరిని డిప్యూటేషన్ పై రెవెన్యూ డివిజనల్ అధికారి నిర్మల్ కార్యాలయానికి పంపించి ఉన్న ఒక్కరితో మొత్తం పని చేయిస్తూ విచారణ నివేదికలు త్వరితగతిన అందాలని ఒత్తిడి చేయడంతో అటు అధికారి ఆజ్ఞను అమలుచేసే క్రమంలో ఇద్దరు చేసే పనిని ఒక్కరు చేయలేక మానసికంగా ఇబ్బందిపడుతూ పక్షవాతం వచ్చి ఒక్కసారిగా కుప్పకూలిపోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధంగా రెవెన్యూలో కింది స్థాయి ఉద్యోగులు మానసిక వేదనకు గురిఅవుతూ వ్యాదుల బారిన పడుతున్నారన్నారు. ఈ క్రమంలో సిబ్బందిని పెంచేదిపోయి ఉన్న సిబ్బందిని డిప్యూటేషన్ల పేరుతో వేరే మండలానికి పంపిస్తే అక్కడ ఉన్న సిబ్బంది పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇంతకు ముందు కూడా తహశీల్దార్ ఒత్తిడి చేస్తే నాయబ్ తహశీల్దార్ తో సహా సిబ్బంది మొత్తం మూకుమ్మడి సెలవు పెట్టారన్నారు. అది దృష్టిలో పెట్టుకొని నాయబ్ తహశీల్దార్ ను బదిలీ చేయించడం అది పెద్ద మండలం అని తెలిసి కూడా ఒక గిర్దావర్ ను డిప్యుటేషన్ పై పంపించి ఉన్న ఒక్క గిర్దావర్ తో పనితీసుకుంటూ ఒత్తిడికి గురి చేయడం ఏమిటని వారు కిందిస్థాయి ఉద్యోగులతో సమన్వయంతో పనిచేయించుకోవాలే తప్ప ఇలా సిబ్బందిని ఇబ్బంది పెట్టే తహశీల్దార్ సుజాతా రెడ్డిని వెంటనే అక్కడినుండి బదిలీ చేయాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ ను కోరారు. అలాగే కొన్ని జిల్లాలలో విభజించి పాలించు అనే చందంగా కొంతమంది తహశీల్దార్ లు నాయబ్ తహశీల్దార్ లు ఒకటై కింది స్థాయి ఉద్యోగులను నానా విధాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. అంతా మేమే, మేము చెప్పిందే నడవాలి అన్నట్టుగా వారి ఇష్టా రీతిన వ్యవహరిస్తున్నారని ఇది ఇలాగే కొనసాగితే కింది స్థాయి ఉద్యోగులు నిరసన కార్యక్రమాలు చేపట్టడడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.



## ఎస్‌టియు నూతన మండల కమిటీ ఎన్నిక

### అధ్యక్షుడిగా మహ్మద్ హమీద్, ప్రధాన కార్యదర్శి గా డేగల రమేష్ ఏకగ్రీవ ఎన్నిక





ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 25 (మేజర్ న్యూస్): ములుగులోని ఎస్ టి యు భవన్ లో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఎస్ టి యు ములుగు మండల కమిటీ ఎన్నిక నిర్వహించడం జరిగింది. ములుగు మండల శాఖ అధ్యక్షులుగా మహమ్మద్ హమీద్, ప్రధాన కార్యదర్శిగా డేగల రమేష్, అసోసియేట్ అధ్యక్షులుగా ఇజ్జగిరి ఆగయ్య, ఉపాధ్యక్షులుగా పాడియ రవి మహిళా ఉపాధ్యక్షులుగా కల్యాణపు రాణి, కార్యదర్శులుగా సంతోష్, రాజు మహిళా కార్యదర్శిగా రాణిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికకు ఎన్నికల అధికారిగా జిల్లా అధ్యక్షులు శిరుప సతీష్ కుమార్, పరిశీలకులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు సోలం కృష్ణయ్య వ్యవహారించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ళ మధుసూదన్, జిల్లా ఉపాధ్యక్షులు బండారి జగదీష్, మూడ్ కసన్ సింగ్, హెడ్ క్వార్టర్ కార్యదర్శి దాసరి రామ్మూర్తి, జిల్లా కార్యవర్గ సభ్యులు జయశ్రీ, గోవర్ధన్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక







చెన్నారావుపేట నవంబర్ 25 (సూర్య మేజర్ న్యూస్): మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ నూతన మండల కమిటీని జిల్లా కార్యవర్గ సభ్యుల పరివేక్షణలో మండల సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా సోమవారం ఎన్నుకోవడం జరిగింది.వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా పనిచేస్తున్న మండ కార్తీక్ గౌడ్ ను మండల అధ్యక్షునిగా, ప్రధాన కార్యదర్శిగా ఇరుకుల రవి, కోశాధికారిగా తడక రాజు గౌడ్, ఉపాధ్యక్షులుగా అలువాల శ్రీనివాస్, ముఖ్య సలహాదారులుగా రామగిరి లక్ష్మి, గౌరవ అధ్యక్షులుగా పుట్ట రాజు, కార్యవర్గ సభ్యులుగా అంబాల బిక్షపతి, కోక్కు రాంనరసయ్యలను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.అనంతరం మండల అధ్యక్షులు మండ కార్తీక్ గౌడ్ మాట్లాడుతూ సంఘంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి సభ్యుడు సంఘానికి సహకరిస్తూ దాదాపు ఆరు లక్షల పై చిలుకు సభ్యుల నిధులతో ఏ మండల సంఘం లేని విధంగా చెన్నారావుపేట సంఘం అభివృద్ధి పతంలో నడుస్తున్నట్లుగా తెలుపుతూ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర, జిల్లా సంఘాలు అమలు చేసే పథకాలను, సభ్యత్వాలను తీసుకునే విధంగా చేసి మండల ఫోటోగ్రాఫర్ల అభివృద్ధికి దోహద పడతానని ప్రస్తుత ఫోటోగ్రఫీ రంగానికి అనుగుణంగా మండల ఫోటో గ్రాఫర్స్ ముందుకు వెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దొంతి సంతోష్, మండల సభ్యులు నరసింహారాములు, దొంతి సతీష్, అమ్మ రాజు, ఎగ్గడి రాజు, భాషబోయిన మహేష్, మూడు ప్రేమ్ నాయక్, భుక్య జీవన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందచేసిన కొమ్ము శ్రీకాంత్



గీసుగొండ నవంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య)మనుగొండ గ్రామానికి చెందిన గుండ భద్రమ్మ అనారోగ్య కారణాలతో ఇటీవల మరణించారు.ఈ విషయాా తెలుసుకున్న మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మ శ్రీకాంత్ వారి కుటుంబాన్ని పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందచేశారు.కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరసింహ స్వామి ,గీసుగొండ మండల మాల మహానాడు అధ్యక్షుడు శ్రీను,మనుగొండ మాల కుల పెద్దలు తుప్పరి నర్సిరెడ్డి, కొమ్ము మల్ల స్వామి, గుండ కొమ్మాలు, సర్కిటి రవి ,సర్కిటి రాజాలు తుప్పరికొమ్మాలు, గుండా ఐలయ్య, తుప్పరి రామకృష్ణ ,తుప్పరి చిన్న రవి ,పనికిల ప్రదీప్ ,పనికిల రామకృష్ణ, తుప్పరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన పై కళాజాత

చిట్యాల, నవంబర్ 25 మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన పథకాలపై గ్రామాలలో కళాకారులతో కళాజాతలు నిర్వహిస్తున్నారు. సోమవారం మండలంలోని జూకల్, గుంటూరుపల్లి లో ఆటపాటలతో కళాయాత్రలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డిపిఆర్ఓ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి మైస ఎర్రన్న కళా బృందం ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు ఆటపాటలతో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు దుప్పటి రవి, మంకాల యాకూబ్, ఎండి ఖలీల్ పాషా, కొండపర్తి స్వప్న, కంచర్ల శ్యామల, బండారి అనిత, గడ్డం రజిత, కందికట్ల విజయ్ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధిలో రాజకీయాలు వద్దు



### మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్, నవంబర్25,మేజర్ న్యూస్(సూర్య): విమర్శలు లేకుండా రాజకీయలకతీతంగా గ్రామ అభివృద్ధికి సహకరించాలని మాజీ ఉపముఖ్య మంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో గ్రామస్తులు వారి సమస్యలను తనకు చెప్పాలని ఎమ్మెల్యే గ్రామస్తులను కోరారు.ఈ సందర్భంగా నాగుల చెరువునునింపాలని కాలువల ప్రక్కన లింకు రోడ్లు,పోస్టాఫీసుకు సొంత భవనం కావాలని గ్రామస్తులు కోరారు. 1990 నుంచి జనగామ నుంచి ఇప్పగూడెం గ్రామానికి బస్సు సౌకర్యం ఉండేదని ప్రస్తుతం బస్సు రావడం లేదని బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ఇరుకు రోడ్లు,డ్రైనేజి సమస్య,ఫోర్ ఎల్ కాలువ నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరారు.మిషిన్ భగీరథ నీళ్లు కలుషితం అయ్యాయని పరి శుభ్రమైన తాగు నీరు అందించాలని తెలిపారు.గుట్టలు తరుగుతున్నాయి,కుంటలు కబ్జాకు గురౌవుతు న్నాయి వాటిని కాపాడాలని పేర్కొన్నారు.ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లు వేయాలని ,కమిటీ హాలు,స్మశాన వాటిక,అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు.పశు వైద్యశాల వరకు రోడ్డు వెడల్పు చేయించి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయిస్తాన న్నారు. సీసీ రోడ్లు వేసే క్రమంలో మెట్లున్న,గోడలున్న,ఇళ్లున్న గ్రామస్తులే స్వచ్ఛందంగా తీసివేయలన్నారు.6 సీసీ రోడ్లు కోటి రూపాయల నిధులు మంజూరు చేయిస్తానన్నారు.ఎస్సీ కాలనీలో ప్రభుత్వ భూమి ఉంటే కమ్యూనిటీ హాల్ కట్టిస్తాన్నారు. 100 ఇందిరమ్మ ఇల్లు, ఆరునెలల తరువాత 100 ఇల్లు ఇస్తామన్నారు.గ్రామంలో స్మశాన వాటికను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఇప్పగూడెం నుంచితానేదార్ పల్లికి గ్రామానికి రోడ్డువేయిస్తానని తెలిపారు.అదేవిధంగా ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకరిస్తాన న్నారు.

అలాగే కడియం ఫౌండేషన్ ద్వారా మహిళ కమిటీ వాళ్లకు పది కుట్టు మిషన్లు అందజేస్తానని తెలిత యజేశారు.గ్రామంలోని మూడు ప్రధాన రహదారులను నిర్మాణం చేపడుతామని అందరూ సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ విజయశ్రీ, ఏపీవో ప్రేమయ్య,పీఆర్ డీ ఈఈ రాజగోపాల్,ఏ ఈ కృష్ణారావు,సీఐ వేణు, పంచాయతి కార్యదర్శి సంతోష్, మాజీ సర్పంచ్ కత్తులు కట్టయ్య,పీఏసీఎస్ డైరెక్టర్ చట్ల యాకయ్య,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గొడుగు రాజయ్య, గ్రామస్తులు దైద ఇలిషన్, లింగనబోయిన శ్రీనివాస్,మందపురం ఎల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి

### చెన్నారావుపేట తహసిల్దార్, ఎంపీడీవో లకు వినతి పత్రం అందజేసిన సమాచార హక్కు రక్షణ చట్టం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లెపు ప్రణీత్

చెన్నారావుపేట నవంబర్ 25 (సూర్య మేజర్ న్యూస్): సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సమాచార బోర్డులను చెన్నారావుపేట మండల ప్రభుత్వ కార్యాలయాలు గ్రామ ప్రభుత్వ కార్యాలయాలలో ఏర్పాటు చేయాలని తసిల్దార్ ఫణి కుమార్, ఎంపీడీవో నల్ల శ్రీవాణి లకు సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ సభ్యులు సోమవారం వినతి పత్రాలను అందించారు.ఈ





కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం-2005 వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెపు ప్రణీత్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ బద్దమైనటువంటి సమాచార హక్కు చట్టం-2005 సెక్షన్ 5(1)(2) ప్రకారం మండలంలోని, గ్రామ స్థాయిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల మందు సెక్షన్ 4 (4) ప్రకారం స్థానిక అధికార భాషలో సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార బోర్డుల యందు గల అసంపూర్తి సమంచారాన్ని పూర్తి స్థాయిలో నిర్వహించాలని సమాచార హక్కు చట్టం-2005 సెక్షన్ 4(1) (8) ప్రకారం స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన 17 అంశాల సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు. సమాచార హక్కు చట్టం -2005 సెక్షన్ 26 ప్రకారం గ్రామస్థాయి వరకు సమాచార హక్కు చట్టం పై ప్రజలకు శాఖ పరమైన అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట యూత్ అధ్యక్షులు గణేష్ పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలను సందర్శించిన మండల స్పెషల్ ఆఫీసర్

చెన్నారావుపేట నవంబర్ 25 (సూర్య మేజర్ న్యూస్): అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలను మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి ఆదేశాల మేరకు అక్కల్ చెడ, లచ్చి నాయక్ తండ, కోనాపురం, ఈర్య తండ, కాల్ నాయక్ తండ, చెన్నారావుపేట తదితర గ్రామాలు, తండాలలోని అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాలలో స్టాక్ రిజిస్టర్ లు, వసతులను, ప్రభుత్వ పాఠశాలల్లోని వసతులను పరిశీలించారు. అంగన్వాడి కేంద్రాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అక్కల్ చెడ పంచాయతీ కార్యదర్శి చేరాలు, అంగన్వాడి టీచర్ కవిత, ఆయా జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పై దేశ ద్రోహం కేసు నమోదు చేయాలి

### కాంగ్రెస్ యువజన నాయకులు ఓరుగంటి అనిల్ కుమార్



చెన్నారావుపేట నవంబర్ 25 (సూర్య మేజర్ న్యూస్): నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పై దేశ ద్రోహం కేసు నమోదు చేయాలని చెన్నారావుపేట మండల కాంగ్రెస్ యువజన నాయకులు ఓరుగంటి అనిల్ కుమార్ అన్నారు. సోమవారం చెన్నారావుపేట మండల కేంద్రం లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.నర్సంపేట వాసవి కళ్యాణ మండపంలో ఈ నెల 23న నిర్వహించిన సమావేశంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై ప్రభుత్వ అధికారులు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజలకు ద్వేషం, దిక్కార భావాన్ని కలిగించేలా ప్రజలు పోలీస్ స్టేషన్లను ముట్టడించాలని ధర్నాలు, రాస్తారోకోలు చేయాలని దానికి తానే బాధ్యత వహిస్తానని పోలీస్ అధికారులు అవినీతిపరులంటూ, అక్రమాలు చేస్తున్నారంటూ ఉన్నత స్థాయి అధికారుల నుండి క్రింది స్థాయి అధికారుల పట్ల హీనాతి హీనంగా ప్రభుత్వ అధికారులను కించపరుస్తూ మాట్లాడారన్నారు. ఆయన మాటలు ప్రజల్లో హింసను ప్రోత్సహించే లాగా, ప్రజా అశాంతికి దారి తీసేలాగా ఉన్నాయన్నారు. వెంటనే నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పై దేశద్రోహం కేసు నమోదు చేయాలని నర్సంపేట పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు.

## అయ్యప్ప భక్తులకి పండ్ల పంపిణీ



చిట్యాల, నవంబర్ 25 మేజర్ న్యూస్: మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో అ య్యప్ప దీక్ష తీసుకున్న స్వాములకు సోమవారం స్థానిక రెండవ ఎస్త్సై శాఖన్ పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్త్సై శాఖన్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీర్వాదంతో ప్రజలు సంతోషంగా ఉండాలని అన్నారు. అయ్యప్ప స్వామి భక్తులు మత సామసర్యానికి ప్రతీక అని చెప్పారు. హిందూ, ముస్లింలు సమాజంలో కలిసి మెలిసి ఉంటూ ఒకటే భావనతో సామాజిక , విలువలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు గోపాగాని రాజేందర్, సంజీవ్, గుర్రం రవి, రాజు, నాగరాజు, నరేష్, సదయ్య, రాజు కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీని తనిఖీ చేసిన ఎంఈవో



## ఇసుక అక్రమ రవాణా అరికట్టాలి

## ఎమ్మెల్యే గండ్ర



భూపాలపల్లి రూరల్ నవంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య:ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి మైనింగ్, భూగర్భజలశాఖ, రెవెన్యూ, పంచాయితీ, పోలీస్ శాఖల అధికారు లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో అరికట్టాలని తెలిపారు. జిల్లాలోని వాగుల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలను సీజ్ చేయాలని ఆదేశించారు.గ్రామాలలో ఇంటి నిర్మాణాల కోసం ఇసుక అవసరమైతే స్థానిక పంచాయితీ సెక్రటరీల ద్వారా రసీదు పొంది ఇసుక తరలించాలని తెలిపారు. ప్రతి రోజు ఉదయం 6 గంటలనుండి సాయంత్రం 6గంటల వరకు మాత్రమే ఇసుక రవాణాకు అనుమతి ఉంటుందని, నిర్దేశించిన సమయం తదుపరి రవాణా చేస్తే వాహనాలు సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డిపిఓ నారాయణ రావు, మైనింగ్ ఏడి జయరాజ్, భూగర్భజలాలు శాఖ ఏడి శ్రీనివాసరావు, ఆర్డిఓ మంగిలాల్, డిఎస్పీ సంపత్ రావు, తహసీల్దార్లు, సిఐలు పాల్గొన్నారు.



చిట్యాల, నవంబర్ 25 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంను సోమవారం మండల విద్యా శాఖ అధికారి కోడెపాక రఘుపతి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని సిబ్బంది, విద్యార్థుల హాజరు ను పరిశీలించారు. స్టాక్ రికార్డులు నిల్వ, మిగులు, ఆహారంలో నాణ్యతను తనిఖీ చేశారు. చలి కాలంలో విద్యార్థులు అనారోగ్య బారిన





పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వంట కార్మికులు, పాఠశాల సిబ్బందికి నాణ్యతతో కూడిన పలహారం, భోజనం అందించాలని కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఎంఈఓ వెంట స్పెషల్ ఆఫీసర్ సుమలత, సీ ఆర్ పి రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలి

### రైతులకు డబ్బులు చెల్లింపు కోసం ట్యాబ్ ఎంట్రీ చేయాలి

### జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి

### మండలంలో కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ

గణపురం (రూరల్) నవంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే ధాన్యం కొనుగోలు చేయాలని, రైతులకు డబ్బులు చెల్లింపు కోసం వెంటనే ట్యాబ్ ఎంట్రీలు పూర్తి చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి వినయ్.కృష్ణా రెడ్డి తెలిపారు. సోమవారం ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణా రెడ్డి గణపురం. మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు రైతులకు ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటించడం, నిర్దేశిత ప్రమాణాలను పాటించడం చెల్లింపుల్లో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. 17 శాతం తేమ వచ్చిన ధాన్యం కొనుగోలులో ఎలాంటి జాప్యం చేయొద్దని కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలను ఆదేశించారు.





రైతులు ఇబ్బందులు పడితే కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలే భాద్యతని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం ట్యాగ్ చేసిన మిల్లులకు పంపాలని, ధాన్యం రవాణా సమాచారం మిల్లర్లకు ఇవ్వాలని తద్వారా హమాలీలను మిల్లర్లు సిద్ధంగా ఉంచడానికి, దిగుమతులు జాప్యం కాకుండా చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు ధాన్యంతో పాటు బ్యాంక్ పాసు బుక్, పట్టాదారు పాసు బుక్, ఏఈఓ ధృవీకరణ, ఆధార్ కార్డు జిరాక్స్ తేవాలని సూచించారు. ధాన్యం రావడం ప్రారంభమైందని అన్ని జాగ్రత్తలతో ఏర్పాట్లతో కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు సిద్ధంగా ఉండాలని తెలిపారు. సన్న, దొడ్డు రకం ధాన్యం బస్తాలు గుర్తు పట్టేందుకు వీలుగా ఎరుపు, ఆకుపచ్చ రంగులతో గుర్తులు వేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్, గణపురం పిఏసీఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, వైస్ చైర్మన్ సిరిగినేని బాబురావు, డైరెక్టర్ పూజారి రాజేందర్, సీఈఓ పుట్ట సురేష్, రైతులు జూనూతుల రవీందర్ రెడ్డి, వైనాల వెంకటేశ్వర్లు, ఆలూరు మొగిలి, దుర్గం రవి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే
# పత్తిని విక్రయించాలి



### దళారుల చేతుల్లో మోసపోవద్దు
### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

గణపురం (రూరల్) నవంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే పత్తిని విక్రయించాలని, దళారుల చేతుల్లో మోసపోవద్దని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి సమీపంలోని గణపురం మండలం కుందూరుపల్లిలో యంఎస్ఆర్ పత్తి మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కొరకు ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. మార్కెట్లో ధరలు పడిపోతున్న సందర్భంలో పత్తికి మద్దతు ధర అందించే ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సీసీఐ కేంద్రం ప్రారంభించినట్లు తెలిపారు. ఒక క్వింటాల్ పత్తికి రూ.7521 ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం లో రైతుల సంక్షేమం కొసం పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## యాదవ సంఘం మండల కమిటీ ఎన్నిక

టేకుమట్ల నవంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : టేకుమట్ల మండల నూతన యాదవ సంఘం మండల కమిటీని ఎన్నుకున్నట్లు మాజీ మండల అధ్యక్షులు పోతనవేని ఐలయ్య యాదవ్ సోమవారం తెలిపారు. టేకుమట్ల మండల యాదవ సంఘం నూతన కమిటీ అధ్యక్షులు మాధం కొమురయ్య యాదవ్,ఉపాధ్యక్షులు తొడేటి కుమార్,దాసరి కుమారస్వామి ప్రధాన కార్యదర్శులు :-కుర్రే మల్లయ్య, అమ్ముల కుమార్ కార్యదర్శి :- మద్దెల కుమార్,బూర్గుల లక్ష్మయ్యకోశాధికారి :- ఎడ్ల రమేష్సంయుక్త కర్యాధర్శి:- అరేపల్లి తిరుపతిముఖ్య సలహాదారులు :- బండారి చేరాలు, నూనెటి రాజు, కార్యవర్గ సభ్యులు పాక చేరాలు,నానవేని కిరణ్,గాజు కుమార్, మూడెత్తుల సదయ్య,గజ్జి రమేష్,బండి సాంబమూర్తి,బండి రమేష్, చిన్నాల మల్లయ్య,నేతుల అయిలయ్య, ఈరవేణి కుమారస్వామి లను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో టేకుమట్ల మండలంలో గల అన్ని గ్రామాల యాదవ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలులో జాప్యం చేయొద్దు
### ప్రత్యేక అధికారి కృష్ణారెడ్డి



భూపాలపల్లి రూరల్ నవంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: ధాన్యం కొనుగోలు లో జాప్యం చెయ్యొద్దని, రైతులకు డబ్బులు చెల్లింపు కోసం వెంటనే ట్యాబ్ ఎంట్రీలు పూర్తి చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి తెలిపారు. ఈ సందర్భనలో అధికారులు రైతులకు ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటించడం, నిర్దేశిత ప్రమాణాలను పాటించడం , చెల్లింపుల్లో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవడం గురించి వివరించారు. 17 శాతం తేమ వచ్చిన ధాన్యం కొనుగోలులో జాప్యం చేయొద్దని కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలను ఆదేశించారు. సన్న, దొడ్డు రకం ధాన్యం బస్తాలు గుర్తు పట్టేందుకు వీలుగా ఎరుపు,ఆకుపచ్చ రంగులు గుర్తులు వేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్, పిఏసీఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, వైస్ చైర్మన్ సిరిగినేని బాబురావు, డైరెక్టర్ పూజారి రాజేందర్,సీఈఓ పుట్ట సురేష్, జూనూతుల రవీందర్ రెడ్డి, వైనాల వెంకటేశ్వర్లు, ఆలూరు మొగిలి, దుర్గం రవి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అభయ ఆంజనేయ స్వామి కృష్ణశిల విగ్రహ ప్రతిష్ట

జఫర్ గడ్, నవంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: సోమవారం మండల కేంద్రంలోని శ్రీ వేల్పుగొండ లక్ష్మీనరసింహస్వామి కొండ ముందు 16 అడుగుల ఆంజనేయస్వామి కృష్ణ శ్రీల విగ్రహా విగ్రహ ప్రతిష్టాపనోత్సవం ఘనంగా జరిగింది. వేద మంత్రోచ్చారణలు, వేలాది మంది జయజయ ధ్వానాల మధ్య వేడుకను వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు విగ్రహ దాత లాకావత్ రవీందర్ నాయక్ తన కుటుంబ సభ్యులతో కలిసి హోమం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా మాజీ ఎంపీ సీతారాం నాయక్





ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 15 లక్షల రూపాయలతో హనుమంతునికి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం లాకావత్ రవీందర్ నాయకులు గ్రామస్తులతో పాటు మండల ప్రజలు అభినందించారు. ఈ సందర్భంగా విగ్రహ దాత రవీందర్ నాయక్ మాట్లాడుతూ హనుమాన్ ఆశీస్సులతో గ్రామస్తులు మండల ప్రజలు సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన చేసుకోవడం శుభపరిణామమన్నారు



# మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శ






పరకాల రూరల్ నవంబర్ 25 మేజర్ న్యూస్:పరకాల మండలం పోచారం గ్రామ బిఆర్ఎస్ నాయకులు,మాజీ సర్పంచ్ పెండ్లి బాపురెడ్డి తల్లి పెండ్లి శాంతమ్మ కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది. సోమవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శాంతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో గ్రామ మాజీ ఎంపీటీసీ కోరే రమేష్..బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు ఉన్నారు.

# రాత పరీక్ష లేకుండా ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి





## జెఎసి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ఏఎన్ఎంల ధర్నా

మహబూబాబాద్,నవంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య):-వైద్య, ఆరోగ్య శాఖలో 2000వ సంవత్సరం నుండి పని చేస్తున్నటువంటి కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను ఎలాంటి రాత పరీక్షలు లేకుండా రెగ్యులరైజేషన్ చేయాలని టియన్జీఓ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి కె.ప్రసాద్, సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, మెడికల్ ఫోరం జిల్లా అధ్యక్షురాలు కావేటి మంగమ్మ, ఏఎన్ఎం జిల్లా అధ్యక్షురాలు డి.జ్యోతి డిమాండ్ చేశారు. సోమవారం వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ (జెఏసి)ఆధ్వర్యంలో తమ సమస్యలు పరిష్కరించాలని ఏఎన్ఎంలు కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఎన్ఎంల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం దశలవారీగా అనేక పోరాటాలు నిర్వహించిన క్రమంలో అధికారులు హామీలు ఇస్తూ తప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మె సందర్భంగా గత సంవత్సరం సెప్టెంబర్ 2న ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో కమిటీ వేసి, నివేదిక అందజేయాలని మెమో జారీ చేసిందని తెలిపారు. సంవత్సరం గడుస్తున్నా కమిటీ ఇప్పటి వరకు ఏఎన్ఎం సంఘాలతో సమావేశం జరుపలేదని, ఎలాంటి నివేదిక ప్రభుత్వానికి ఇవ్వకపోయినా ప్రభుత్వం ఏకపక్షంగా డిసెంబర్ 29న రాత పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రకటించిందని విమర్శించారు. ఇది సరైన పద్ధతి కాదని వెంటనే రాత పరీక్షలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏఎన్ఎంలను వెంటనే రెగ్యులరైజేషన్ చేయాలని, కనీస వేతనం అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, వయోపరిమితి ఎత్తివేయాలని, సర్వీసు వెయిటేజ్ మార్కులు 50 కలపాలని, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, జనాభా ప్రాతిపదికన సబ్ సెంటర్లు, పోస్టులు పెంచాలని, ప్రతినెల సబ్ సెంటర్ల కిరాయిలు, వ్యాక్సిన్ క్యారియర్ డబ్బులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, డిఎంహెచ్ఓ లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఓ.రామకృష్ణ, పురుషోత్తం, కెవి రాజు, ఏఎన్ఎంలు నసీమా బేగం, సువర్ణ, పార్వతి, వనిత, సుమలత, సరిత, స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్తులను కాపాడండి... విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులను నియమించండి



కాజీపేట నవంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య హనుమకొండ జిల్లా కాజీపేట పట్టణం ప్రధాన రహదారి కి అనుకొని దాదాపుగా 60 సంవత్సరాల నుండి ఉన్న దెంకన్ బాబా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉన్నది. ఈ పాఠశాల లో కొంత ఖాళీ స్థలం ఉండగా అందులో రాష్ట్ర ప్రభుత్వం ఇంగ్లీష్ మీడియం ను ప్రారంభించినప్పటినుండి ఇక్కడ ఇంగ్లీష్ మీడియం ప్రైమరీ స్కూల్ ప్రారంభించడం జరిగింది. కానీ, ప్రభుత్వ అధికారులు ఈ పాఠశాలను పట్టించుకున్న దాఖలాలు లేవు. అందుకు పెద్ద ఉదాహరణ ఈ పాఠశాలలో 10 క్లాస్ రూమ్ లో ఉన్నాయి. కానీ, అందులో పాఠాలు చెప్పే ఉపాధ్యాయుల మాత్రం ఆరుగురే ఉన్నారు, అంటే క్లాస్ కు ఒక టీచర్ కూడా ఉండరు అని అర్థం. అంతేకాకుండా కొన్ని రోజుల క్రితం దొంగలు పడి కరెంటు వైర్లు ఇంకా కొంత సామగ్రి ని ఎత్తుకెళ్లడం జరిగింది. ఇంత జరుగుతున్న ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆరూరి వెంకటేశ్వర్లు గత రెండు నెలల నుండి పాఠశాలకు హాజరు అవడం లేదని అందులో పని చేసేవారు చెబుతున్నారు. పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలకు వేతనాలు ఇవ్వకపోవడం వలన, వారు తరగతి గదులను ఉడవడం లేదు, మరుగుదొడ్లను శుభ్రం చేయడం లేదు. దానికి కారణం అడగగా కరెంట్ లేకపోవడం వలన మోటారు నడవక నీరు లేక మరుగుదొడ్లను శుభ్రం చేయడం కుదరడం లేదని, కనీసం భోజనం చేసాక విద్యార్థులు చేతులు కడుక్కోవడం కూడా ఇబ్బందిగా మారిందని, మాకు వేతనాలు ఇవ్వకపోవడం వలన మా ఇల్లు గడవడం కూడా కష్టంగా ఉందని పాఠశాల లో పనిచేసే వారు అంటున్నారు. వెంటనే విద్యాసంస్థల అధికారులు ఇతర ప్రభుత్వ ఉన్నత అధికారులు వెంటనే స్పందించి విద్యార్థిని విద్యార్థులు ఇబ్బంది ఇబ్బంది పడకుండా... తగిన చర్యలు తీసుకుని తక్షణమే కరెంటు వేయించి ఈ పాఠశాలలో సీసీ కెమెరాలు బిగించి స్థానిక పోలీస్ స్టేషన్ కు అనుసంధానం చేయాలని కోరుతున్నారు.

## కేటీఆర్ కి వినతి పత్రం అందించిన సేవాలాల్ సేన



మహబూబాబాద్,నవంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య):-మానుకోట గిరిజన రైతు ధర్నాకి విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసి లగచర్లలో జరుగుతున్న అన్యాయాన్ని ఖండించాలని ,లగచర్ల రోటిబండ తండాలో లంబాడీల పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసేలా పోరాటం చేయాలని, వినతి పత్రం సమర్పించిన సేవాలాల్ సేన ధర్నాకు సేవాలాల్ సేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు భూక్య సంజీవ నాయక్ ఆదేశానుసారం సంఘీభావం, మద్దతు తెలిపిన సేవాలాల్ సేన మానుకోట జిల్లా కమిటీ రాష్ట్ర కోకన్వీనర్ సేవాలాల్ వెంకన్న నాయక్, జాతీయ నాయకులు ధరావత్ మోతిలాల్ నాయక్, రాష్ట్ర నాయకులు మాలోత్ సురేష్ నాయక్, జిల్లా అధ్యక్షులు గుగులోతు నందులాల్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాధావత్ రాంబాబు నాయక్, విద్యార్థి సేన జిల్లా నాయకులుహొభూక్య రాంబాబు నాయక్, చిన్న గూడూరు సేవాలాల్ సేన మండల అధ్యక్షులు బాదావత్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## పరకాల ప్రైవేటు ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి

**జిల్లా డీఎంహెచ్వో కు వినతి పత్రం**

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి**



పరకాల రూరల్ నవంబర్ 25 మేజర్ న్యూస్: వైద్యం పేరుతో వ్యాపారం చేస్తూ రోగుల నుండి వేలాది రూపాయలు వసూలు చేస్తున్న పరకాల పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి డి.తిరుపతి, జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, జిల్లా వైద్యశాఖ అధికారి అప్పయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల పట్టణ కేంద్రంలో ప్రైవేటు హాస్పటల్ లు ,గ్రామాల్లో నుంచి వచ్చే పేషెంట్లు అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఇష్టానుసారంగా ఫీజులను వసూలు చేస్తూ నిలువు దోపిడీ చేయడం జరుగుతుంది . ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కి, ఆస్పత్రులలో వసూలు చేసే ఫీజులను నోటీసు బోర్డులో పొందుపరచకుండా, ఇష్టానుసారంగా ఫీజులు పెంచుకొని హాస్పిటల్ కు వచ్చే పేషెంట్ల వద్ద చిన్న రోగానికి పెద్ద మొత్తం దోచుకుంటున్నారు. అవసరం లేకున్నా టెస్టులు స్కానింగ్ లో నిర్వహిస్తూ , హాస్పటల్ ఆవరణంలోనే మెడికల్ షాపులు ఏర్పాటు చేసుకోవడం, ప్రైవేటు కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చే విధంగా వాళ్ల మందులనే రాస్తూ, జనరిక్ మందులను రాయకుండా కుట్ర పన్నుతున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు.

## ఇంటింటి సర్వే ద్వారా కుష్టు వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించాలి:: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. మురళిధర్



మహబూబాబాద్ టౌన్,నవంబర్ 25, మేజర్ న్యూస్(సూర్య):కుష్టు వ్యాధి కేసుల గుర్తింపు పక్షోత్సవాల నిర్వహణ లో భాగంగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి కార్యలయం లో వైద్యాధికారులకు, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్స్, లేప్రసి నోడల్ సూపర్వైజర్స్ ల తో జరిపిన సమావేశం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. మురళిధర్ మాట్లాడుతూ ఇంటింటి సర్వే ద్వారా కుష్టు వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించి చికిత్స అందించడం ద్వారా అంగవైకల్యాన్ని నివారించవచ్చునని తెలిపారు. డిసెంబర్ 2 వ తేధి నుండి 15 వ తేధి వరకు నిర్వహిచే కుష్టు వ్యాధి కేసుల గుర్తింపు కార్యక్రమములో ఆశా కార్యకర్తలు గృహ సందర్శనలో వారి క్షేత్రస్థాయిలో స్పర్శ లేని మచ్చలు గాని, రాగి వర్ణము కలిగిన మచ్చలు గాని ఉంటే అట్టి వ్యక్తులను సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారికి పంపించి నిర్ధారించాలని ఒకవేళ కేసును గుర్తిస్తే పూర్తి కాలము చికిత్స తీసుకునేటట్లు ఆశా కార్యకర్తలు వారిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు. గృహ సందర్శనలో ఆశా కార్యకర్తలు కుటుంబంలోని ఇంటి సభ్యులందరినీ క్షుణ్ణంగా పరీక్షించాలని అన్నారు.

అనంతరం జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపైన సమీక్ష నిర్వహిస్తు గర్భిణీ స్త్రీలను 12 వారాల లోపు నమోదు చేయాలని, గర్భిణీ స్త్రీలు ప్రసవానంతరము ఆశా కార్యకర్తలతో పాటు గృహ సందర్శన చేసి ఫాలోఅప్ చేయాలని, స్త్రీలకు సంబంధిచిన రుగ్మతలు ఏమైనా ఉంటే వాటిని దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గాని, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కి గాని రిఫర్ చేయాల్సిందిగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమీల, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ నాగేశ్వర రావు, డాక్టర్ విజయ్, డాక్టర్ లక్ష్మి నారాయణ, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వాల్య, యెల్లయ్య, వనకర్,లవరం, ఆరోగ్య విద్యా బోదకులు, రాజు, గీత, పురుషోత్తమ్,శారధ, సబ్ యూనిట్ ఆఫీసర్, రామకృష్ణ, ఇంచార్జ్ డి పి హెచ్ ఎన్ మంగమ్మ, వైద్యాధికారులు, లేప్రసి నోడల్ సూపర్వైజర్స్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి





**ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్**

కేసముద్రం,నవంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): రైతులు ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. కేసముద్రం మండలంలోని తాళ్లపూస పెల్లి గ్రామంలో కేసముద్రం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మురళి నాయక్ మురళి నాయక్ కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,సొసైటీ వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ.. రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల లో విక్రయించి సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ క్వింటాలకు రూ.500 అదనంగా పొందాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని,రైతులు నాణ్యమైన వరి ధాన్యాన్ని విక్రయానికి తెచ్చి కొనుగోలు కేంద్రంలోని అధికారులకు సహకరించాలని కోరారు. అన్నదాతలు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,ఆరుగాలం శ్రమించి పండించిన పంటను దళారులకు విక్రయించి మోసపోవద్దని, రైతులను రాజుగా చేయడమే సీఎం రేవంత్ రెడ్డి సారథ్యం లోని కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే మురళి నాయక్ అన్నారు.మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న,సీనియర్ నాయకులు బండారి వెంకన్న,గుగులోత్ దస్రూ నాయక్,కూరెల్లి సతీష్, సొసైటీ డైరెక్టర్లు యాకయ్య,లక్ష్మణ్, శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు నరేటి కొమురయ్య,దాసు, సీఈవో వెంకటాచలం పాల్గొన్నారు.

# నూతనంగా ఉద్యోగం పొందిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**-దాట్ల హైస్కూల్ ప్రదానోపాధ్యాయులు**

**కొమ్మవరపు కృష్ణయ్య**

దంతాలపల్లి నవంబర్ 24(సూర్య మేజర్ న్యూస్ )మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్ల లొ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన దాట్ల గ్రామ విద్యార్థులు ఇదే పాఠశాలలో చదివి,ఉన్నత విద్యను అభ్యశించి ఇటీవల జరిగిన డి ఎస్ ఈ 2024లొ ఉపాధ్యాయ ఉద్యోగం పొందినందులకు పాఠశాల తరుపున ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ ఎం మాట్లాడుతూ మన పాఠశాలలో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించారని, తద్వారా ప్రభుత్వ ఉద్యోగం సంపాదించారని, పిల్లలుగా మీరు కూడా వీరిని ప్రేరణగా తీసుకొని, కష్టపడి ఉన్నత ఉద్యోగాలు సంపాదించాలని విద్యార్థులకు సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఉపాధ్యాయులుగా నియామకం అయిన వారు వారి యొక్క జీవిత అనుభవాలు, వారి కష్టాన్ని, ప్రేరేపించిన ఉపాధ్యాయులను గుర్తు చేసుకొని ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా సన్మానం పొందిన వారిలో బి. మమత, బి. శేఖర్, ఎం. మమత, టి. అలేఖ్య, జి. గణేశ్వరి, ఎం. సాయి కుమార్, ఎం. డి. రోషిణి, డి. యాకస్వామి మరియు ఉత్తమ మల్టిపర్పస్ వర్కర్ అవార్డు జిల్లా

# 29న దీక్షా దివస్ ను విజయవంతం చేయాలి



**-జిల్లా ఇంచార్జి కోటేశ్వరరావు**

**-28న పార్టీ ముఖ్య కార్యకర్తలతో సన్నాహక సమావేశం**

మహబూబాబాద్,నవంబర్25,మేజర్ న్యూస్(సూర్య):ఉద్యమ నేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు కూర్చోవడంతో తెలంగాణలోనే కాకుండా, దేశ వ్యాప్తంగా అప్పటి కేంద్ర ప్రభుత్వంపై తీవ్రమైన ఒత్తిడి వచ్చి తప్పని పరిస్థితుల్లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ప్రకటించిందని, అందుకే ఈ నెల 29న మహబూబాబాద్ లో దీక్షా దివస్కు పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నామని బీఆర్ఎస్ జిల్లా ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. దీక్ష దివస్ పురస్కరించుకుని నిర్వహించనున్న కార్యక్రమంలో పలు అంశాల గురించి సోమవారం మహబూబాబాద్ మాజీ ఎంపీ మాలోత్ కవిత క్యాంప్ కార్యాలయంలో జిల్లా ఇంచార్జ్, మాజి ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం లోఎమ్మెల్సీలు సత్యవతి రాథోడ్,తక్కళ్ళపల్లి రవీందర్ రావు,మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్,అంగోత్ బిందు,వైస్ చైర్మన్ మర్నేని వెంకన్న,పర్కాల శ్రీనివాస్ రెడ్డి,బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి,ముత్యం వెంకన్న గౌడ్,ఎడ్ల వేణు మాధవ్,బాణోత్ రవి కుమార్ నాయక్,జెర్రిపోతుల వెంకన్న గౌడ్,కౌన్సలర్ ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

**ఈ నెల 28న పార్టీ ముఖ్య కార్యకర్తలతో సన్నాహక సమావేశం**

నవంబర్ 29న దీక్ష దివాస్ పురస్కరించుకుని 28న మహబూబాబాద్ మాజీ ఎంపీ మాలోత్ కవిత క్యాంప్ కార్యాలయంలో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, మున్సిపాలిటీ చైర్మన్ లు,వైస్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్లు,మాజీ జడ్పీటీసీలు,ఎంపిపిలు, ఎంపీటీసీలు,ముఖ్య నాయకులు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు ముఖ్య కార్యకర్తలు పాల్గొనాలని బీఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మలోత్ కవిత కోరారు.

# టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించింది మహాధర్నాకాదు అదొక పెద్ద మహా డ్రామా



**గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి**

గూడూరు నవంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించింది మా ధర్నా కాదని అదొక పెద్ద మహా డ్రామా అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి అన్నారు, సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీకార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి మాట్లాడుతూ అధికారం కోల్పోయిన టిఆర్ఎస్ పార్టీకి ఏం చేయాలో తెలియక పిచ్చి పట్టి గిరిజన రైతులకు ప్రజా ప్రభుత్వానికి మధ్య అంతరాన్ని పెంచే కుటిల ప్రయత్నం చేస్తున్నారని, గత పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో గిరిజన రైతులని సర్వనాశనం చేసి వారి సాగు భూములను బలవంతంగా గుంజుకుని,పోలీస్ స్టేషన్లలో అక్రమంగా నిర్బంధించి హైకోర్టు స్టే ఇచ్చినప్పటికీ మహిళా రైతులపై దాడి చేసి బలవంతంగా లాక్కెళ్ళి పోలీస్ స్టేషన్లో అర్ధరాత్రి వరకు హింసించిన రోజులు గిరిజన మహిళ రైతులు, గిరిజన రైతులు మర్చి మర్చిపోలేదని, పేద గిరిజన సాగు భూములను బలవంతంగా గుంజుకున్న స్థలాల్లో ఎస్పీ కార్యాలయం, కలెక్టరేట్, మెడికల్ కాలేజీ నిర్మించి పేద రైతులకు డబ్బులు ఎగ్గొట్టిన ఘన చరిత్ర టిఆర్ఎస్ ప్రభుత్వంది,పార్టీ నాయకులది అని మానుకోట నియోజకవర్గ ప్రజలు బాహాటంగానే చెప్పుకుంటూ బిఆర్ఎస్ నాయకులు చెప్పేవి శ్రీరంగనీతులు దూరేవి దొమ్మర గుడిసెలు అన్నచందంగా ఉన్నాయని అనుకుంటున్నారు, ఈరోజు కేటీఆర్ మాట్లాడుతూ బీజేపీ తెచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులందరూ తిరగబడితే వాటిని వెనక్కి తీసుకున్నారని ప్రగల్భాలు పలికాడని కానీ అట్టి నల్ల చట్టాలకు మద్దతు పలికింది నీ ప్రభుత్వం కాదా అని రైతులు ప్రశ్నిస్తున్నారు, ప్రజలందరూ తిరగబడి నా మెడలు వంచుతారన్న భయంతో నీ అయ్య తర్వాత మద్దతుని వెనక్కి తీసుకున్నది నిజం కాదా?, లగ చర్లలో అధికారులపై దాడి చేసింది గిరిజన రైతులు కాదు గిరిజన రైతుల ముసుగులో నీ బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే,నీ ఆధ్వర్యంలోనే.. విచారణలో ఆ భయంకరమైన నిజం ఏ క్షణమైనా బయటికి వస్తుంది అన్న భయంతోనే మొసలి కన్నీరుకారుస్తున్నావు అని ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారని లగచర్లలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు కోసం అవసరమైన భూసేకరణకు సంబంధించి రైతులతో సంప్రదింపులు జరపడానికి మాత్రమే కలెక్టర్ సమక్షంలో అధికారులు అక్కడికి వెళ్లారని ఇదే అదునుగా భావించిన కొంతమంది దుర్మార్గులు, గుండాలను రెచ్చగొట్టి అధికారులపై దాడి చేయించి ప్రజా ప్రభుత్వం చేతగానితనంగా చూపించి ప్రజలలో సానుభూతి పొందే ఒక దుర్మార్గమైనటువంటి ఆలోచనతోనే, రేవంత్ ప్రభుత్వాన్ని బదనాం చేయాలని చూస్తున్నారని, మీ ఆటలు సాగవని ఇక్కడున్నది రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని గుర్తుంచుకోవాలని ఇలాంటి చిల్లర వేషాలు వేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వైరుధ్యాన్ని పెంచే ప్రయత్నాలు చేస్తే పాతరేస్తామని ఆయన హెచ్చరించారు.

## రైతు వ్యతిరేక బడ్జెట్ పై తహసిల్దార్ కి వినతి

**-జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్**



దంతాలపల్లి నవంబర్24 (సూర్య మేజర్ న్యూస్):ఎసి 2 ప్లస్ 50 శాతంతో కనీస మద్దతు ధరను ఇచ్చేందుకు చట్టపరమైన హామీ కల్పిస్తూ బడ్జెట్లో ఇలాంటి చర్యలు తీసుకోలేదని సిఐటియు, ఏఐకేఎంఎస్, ఆధ్వర్యంలో సోమవారం దంతాలపల్లి స్థానిక తహసిల్దార్ చంద్ర రాజేశ్వర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి మోహన్, అఖిల భారత రైతు కూలీ సంఘం తొర్రూర్ డివిజన్ అధ్యక్షులు ఊడుగుల లింగన్న మాట్లాడుతూ రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామంటూ ఇచ్చిన హామీలు కేవలం ప్రహసనంగా మారాయని విమర్శించారు. మోడీ ప్రభుత్వం వరుసగా పదో సారి రైతు వ్యతిరేక, ప్రజావ్యతిరేక బడ్జెట్ సమర్పించిందని వారన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు, వ్యవసాయ రంగానికి ఊతమిచ్చేలా చేసిందేమి లేదన్నారు.2022-2023తో పోలిస్తే 2024-2025 లో వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలకు చేసిన కేటాయింపులు ఏకంగా రూ 81 వేల కోట్ల మేరకు తగ్గాయన్నారు. చిన్న కమతల వ్యవసాయాన్ని పూర్తిగా ధ్వంసం చేసేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు.

## ధర్మసాగర్ లో కేంద్ర బృందం పర్యటన



ధర్మసాగర్ నవంబర్ 25 (మేజర్ న్యూస్) రాష్ట్రంలో అమలవుతున్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు ప్రజలకు ఎలా అందిస్తున్నారో పరిశీలించేందుకై కేంద్ర మానవాభివృద్ధి వనరుల సంస్థ అధికారుల బృందం సోమవారం ధర్మసాగర్ లో పర్యటించింది. ఈ బృందానికి డిఆర్డిఓ ఎం శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. కేంద్ర అధికారులు బసంత్ నాథ్ సైన్, రంజిత్ సింగ్ , రమేష్ దేస్వాల్, సీమ అగర్వాల్, అనమికా గుప్తా, పంకజ్ కుమార్ ఝా , సుధీర్ యాదవ్ ల బృందం మండలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను క్షేత్ర స్థాయిలో ఎలా అమలు అవుతున్నాయని విషయాన్ని పరిశీలించడానికి వచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రంలో అమలు చేస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సెంట్రల్ ఫైనాన్స్ కమిషన్ నిధులు, మహిళా సంఘాలను బలోపేతం చేస్తున్న చర్యలు, పేదల అందించే జాతీయ భద్రత పెన్షన్, నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ ద్వారా అమలవుతున్న వైద్య సేవలను ముఖ్యంగా పరిశీలించనున్నట్లు జిల్లా అధికారి తెలిపారు. ఈ అధికార బృందానికి డిఆర్డిఓ ఎం శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా ధర్మసాగర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనిల్ కుమార్, మండల రెవెన్యూ అధికారి సదానందం,ఐకెపి ఎపిఎం అనిత మండల వైద్యాధికారి జి గోపీనాథ్ , ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కు సంబంధించిన అధికారి సంపత్, అంగన్వాడి సూపర్వైజర్ ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన నూనావత్ రమేష్



గూడూరు నవంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య) మండల కేంద్రంలోగ్రామపంచాయతి పరిదిలోని చంద్రుగూడేం నివాసినిఖార్సైన కాంగ్రెస్ నాయకుడు మహ్మద్.రహీం నానమ్మ నసిబి అనారోగ్యంతో ఆకస్మికంగా మరణించగా మాజీ ఎంపీపీ, సర్పంచ్ ఎన్ రమేష్ అక్కడికి వేళ్ళి నసిబి పార్థివ దేహానికి నివాళి అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో కన్నబోయిన వెంకన్న కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి - ప్రజా సంఘాలు డిమాండ్




మరిపెడ,నవంబర్ 25,మేజర్ న్యూస్(సూర్య):రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలనూ నెరవేర్చాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గుండగాని మధుసూదన్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.కేంద్ర,ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు రైతులు కార్మికులు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారని వారు తెలియజేశారు,మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక లేబర్ కోడ్ ల వల్ల ఉద్యోగ భద్రత,సామాజిక పద్ధతి, కార్మికులకు లేకుండా పోయింది అని వాళ్ళ దినదినం ట్రేడ్ యూనియన్ హక్కులను మోడీ ప్రభుత్వం కాల రాస్తుందని దుయ్యబట్టారు,ప్రతి సంవత్సరం పంటల పెట్టుబడులు పెరుగుతున్న కూడా దానికి అనుకూలంగా ఎం ఎస్ పి పెంచాలేదని తెలియజేశారు.దేశ కార్పొరేట్లకు లక్షల కోట్ల మాఫీ చేయడం దేశాన్ని ఆర్థిక సంక్షేమాల్లోకి నెత్తినట్లే అని తెలియజేశారు.ప్రభుత్వ రంగ సంస్థలనూ ప్రైవేటీకరణ చేయకూడదని వారు డిమాండ్ చేశారు.భూసేకరణ చట్టం 2013నూ పగడ్బందీగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు,ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రతిష్టపరచాలని వాళ్ళు డిమాండ్ చేశారు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పని 200 రోజులకు పెంచాలి,రోజుకు 600 రూపాయలు వేతనంగా ఇవ్వాలి అని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో అన్ని కార్మిక సంఘాలను ప్రజలను మేధావులను కలుపుకొని ఒక పెద్ద ఉద్యమాలు నిర్మిస్తామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు బిల్డింగు జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందాల రమేష్,వేకాస జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న,కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి జిన్నా లచ్చన్న,సిఐటియు మండల సహాయ కార్యదర్శి నందిపాటి వెంకన్న,అల్లి శ్రీనివాస్ రెడ్డి,లక్ష్మయ్య,లింగన్న,దొంతు మమత,సోమన్న, తదితరులు పాల్గొన్నారు

# గత ప్రభుత్వంలో అభివృద్ధి పేరుతో చేసిన మోసాలు ప్రజలకు తెలవదా



## కేటీఆర్ ధర్నా పై మహబూబాబాద్ ఎమ్మెల్యే కౌంటర్

మహబూబాబాద్,నవంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య):-మహబూబాబాద్ లో కేటీఆర్ గిరిజన ధర్నా చేయడం పై క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ ఎమ్మెల్యే మురళి నాయక్ సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ లగచర్ల పేరుతో మహబూబాబాద్‌లో ధర్నా ఎందుకు..? మహబూబాబాద్‌లో శంకర్‌నాయక్ దౌర్జన్యాలు చేసినప్పుడు ఎక్కడున్నావ్..?అభివృద్ధి పేరుతో 30 మంది గిరిజనుల భూములు నీ ప్రభుత్వం లాక్కోలేదా..? అప్పుడు గిరిజనుల గోడు నీకు వినిపించలేదా..? ఆ భూముల పక్కనే మీ పార్టీ నేతల భూములను మాత్రం ఎందుకు ముట్టుకోలేదు..? వాళ్లకు లబ్ది చేయడం కోసమే ఎస్టీల భూముల్లో సర్కార్ భవనాలు కట్టారా.. దానికి ముందు సమాధానం చెప్పాలని మెడికల్ కాలేజ్‌కోసం గిరిజనుల భూములు లాక్కున్నప్పుడు గిరిజనులు గుర్తులేదా..? రవినాయక్‌ను హత్య చేసినప్పుడు మానుకోటకు ఎందుకు రాలేదు..?నీ రాజకీయం కోసం గిరిజనులను వాడుకుంటావా..? గత ఎన్నికల్లో లంబాడాలు కాంగ్రెస్‌కు మద్దతు పలికినందుకు ఇలా కుట్రలు పన్నుతున్నావా..నీ కుట్రలు ఏమాత్రం ఫలించవు...నీ నైతికత ఉంటే నీ నియోజకవర్గంలోని నేరెళ్లకు వెళ్లు...ఇసుక మాఫియాను అడ్డుకున్నందుకుథర్డ్ డిగ్రీతో వేధించిన దళితుల కాళ్లు కడిగి క్షమాపణ చెప్పు దళితురాలు మరియమ్మను లాకప్‌డెత్ చేసినప్పుడు నీవెక్కడికి పోయావ్... ఆ రోజు కళ్లు కనిపించలేదా.. చెవులు వినిపించలేదా..మల్లన్నసాగర్‌లో రెండు తండాల భూములు ముంచినప్పుడు గిరిజనులు గుర్తు రాలేదా..? భూములు ఇవ్వమంటే లాఠీచార్జీ చేసినప్పుడు డ్రగ్స్ తీసుకుని సోయలేకుండా పడుకున్నావా...సీఎం రేవంత్‌రెడ్డిని రాళ్లతో తరిమికొడతాననడానికి ఎంత ధైర్యం.. ఇలాంటి కుట్ర రాజకీయాలు చేస్తే నిన్ను ఈ రాష్ట్రం నుంచి దేశం నుంచే రాళ్లతో తరిమి తరిమి కొట్టాల్సి వస్తుంది. పదేళ్లు అధికారంలో ఉండి మానుకోటకు నువ్వు చేసిందేంటి..? ఫార్ములా ఈ కార్ రేసులో అడ్డంగా దొరికావు.. విద్యుత్ కొనుగోళ్ళు, కాళేశ్వరంలో నీ అయ్య నీ బావ హరీష్ అడ్డంగా దొరికి పోయారు.. తెలంగాణ ప్రజలకు ఇప్పుడిప్పుడే మీ అసలు స్వరూపం తెలుస్తుంది... దోచుకున్న సొమ్ముతో సోషల్ మీడియా లో అసత్య ప్రచారాలు చేస్తున్నావ్... నీకు అరెస్ట్ భయం పట్టుకుంది... నువ్వు చేసిన తప్పులే నిన్ను వెంటాడతాయ్ కేటిఆర్.... గిరిజన బిడ్డలు అమాయకులే కానీ తెలివితక్కువ వాళ్ళు కాదు.. అందుకే ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాలో మిమ్మల్ని తుక్కు తుక్కు గా ఓడించారు...ఆడబిడ్డలు ఆనందంగా మహాలక్ష్మి పథకం కింద ఫ్రీబస్ సదుపాయం వినియోగించుకుంటున్నారు.. మహాలక్ష్మి పథకం వచ్చిన తర్వాత పని చేస్తున్న ఆడవారి సంఖ్య పెరిగింది నిజం కాదా.. మహిళా సంఘాలను బలోపేతం చేసి వారిని వారి కాళ్ళ పై నిలబదేలా చేసింది కాంగ్రెస్ కాదా .... ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఇద్దరు మహిళలను మంత్రులుగా చేసుకున్నాం యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నాం... మహిళలను మేము లక్షాధికారులుగా చేస్తుంటే చూసి ఓర్వలేని మాటలు మాట్లాడుతున్నావని అన్నారు.ఆరు గ్యారంటీల అమలు పై ప్రశ్నించడానికి మానుకోటకు వచ్చిన కేటిఆర్ మానసిక పరిస్థితి పై అనుమానం కలుగుతుంది.. ఒక పక్క రాష్ట్రంలోని రైతులు రుణమాఫీ రైతు బంధు వడ్ల కొనుగోళ్ళు వరిపై బోనస్ వచ్చిందని సంతోష పడుతుంటేహేకేటీఆర్ కు కడుపు మండుతుంది.. అందుకే అమాయక గిరిజన బిడ్డలను రెచ్చగొట్టాలని చూస్తున్నాడు... లగచర్ల గిరిజనుల గురించి మాట్లాడుతున్న కేటిఆర్ కు మానుకోట గిరిజనుల అవస్థలు తెలియదా? మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ కబ్జాల గురించి తెలియదా? మీలా ఫాం హౌస్ లు కట్టించుకోవడానికి విదేశీ మద్యం , క్యాసినోలతో జల్సా లు చెయ్యడానికో కాదు భూ సేకరణ చేస్తున్నది... పారిశ్రామిక అభివృద్ధి కోసం భూసేకరణ చేస్తుంటే అమాయక రైతులను రెచ్చగొట్టి వారిని జైలు పాలు చేసిన పాపం కేటిఆర్ ది....మానుకోట పౌరుషం గురించి మాట్లాడే నైతిక హక్కు కల్వకుంట్ల కుటుంబానికి లేదు.. ఆత్మ బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణను 10 ఏళ్ళు దోచుకున్నది మీరు కాదా....ఇంటికో ఉద్యోగం అని చెప్పి ఇంట్లో అందరూ పదువులు తీసుకున్నది మీరు కాదా... హైదరాబాద్ చుట్టుపక్కల భూములను కొల్లగొట్టిన నువ్వు పేద రైతుల గురించి మాట్లాడుతున్నావా??? నువ్వు ఫాం హౌస్ కట్టుకున్న జన్వాడ మీర్జాలగూడ రైతులను అడుగుదామా నువ్వెంత సుద్ద పూసవో చెప్తారు....భూములు లాక్కుని జల్సాలు చేస్తున్నది మీరు....ఈ సమావేశంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మాజీ పీసీసీ సభ్యులు దస్రు నాయక్, కౌన్సిలర్లు రాజు, హరి సింగ్, శ్రీను, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, జిల్లా నాయకులు ఎడ్ల రమేష్ , జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంత చదివినా తల్లిదండ్రులకు అందుబాటులో ఉండాలి



## మాజీ ఎంఈఓ సుందరాచారి ఘనంగా2006-07 సంవత్సర పూర్వవిద్యార్థుల సమ్మేళనం

నెల్లికుదురు నవంబర్25 మేజర్ న్యూస్(సూర్య) విద్యార్థులుచిన్నతనంనుండి అత్యున్నత స్థానాలకు ఎదిగే క్రమంలో ఎంత చదివిన తల్లిదండ్రులకు అందుబాటులో ఉండాలని మాజీ మండల విద్యాశాఖ అధికారి సుందరాచారి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోవిద్యను అభ్యసించిన2006-07 సంవత్సర విద్యార్థులుసుమారు 17 సంవత్సరాల తర్వాత ఘనంగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు.వారికి విద్య నేర్పిన గురువులు సుందరాచారి,పూర్ణయ్య,సోమయ్య,జీవన్,శోకత్ అలీ,లింగయ్య,అటెండర్ సోమన్నలకు పూర్వ విద్యార్థులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.అనంతరం పూర్వ విద్యార్థులలో ఒకరైన తోట రమేష్ మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాల తర్వాత అందరం కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందనిఅన్నారు.చిన్ననాటి జ్ఞాపకాలనుఒక్కసారిగా గుర్తు చేసుకోవడం,ఆ జ్ఞాపకాలను ఉపాధ్యాయులు స్నేహితులతో పంచుకోవడం మరువలేనిమధురానుభూతి అని అన్నారు.ఈ కార్యక్రమంలోభవాని, మహేశ్వరి, సునీత, సాగరిక,నగేష్, యాకన్న,మధు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పారా మెడికల్ కోర్సులకు

## ఇంటర్వ్యూలు

నర్సంపేట, నవంబర్ 25,సూర్య మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్ర పారా మెడికల్ బోర్డు హైదరాబాద్ ఉత్తర్వుల మేరకు వివిధ పారా మెడికల్ కోర్సులకు ఇంటర్వ్యూలను ఈ నెల 29న నిర్వహిస్తున్నట్లు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ దాస్ ప్రకటన విడుదల చేశారు. 29న ఉదయం 9 గంటల నుండి 1గంటల వరకు అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాల తో రావాలని సూచించారు. డి ఈ సి జి (డిప్లొమా ఇన్ ఈసీజీ)లో 27సీట్లు,డిప్లొమా ఇన్ డయాలసిస్ లో 13 సీట్లు ఉన్నాయని,అర్హత కలిగిన వారు రావాలని కోరారు. పూర్తి వివరాలకు tgpmb.telangana.gov.in% ను సందర్శించాలని కోరారు.

## నేటి నుండి వైజ్ఞానిక ప్రదర్శనలు

## డిఇఓ జ్ఞానేశ్వర్

నర్సంపేట,నవంబర్ 25,సూర్య మేజర్ న్యూస్:నేటి నుండి 28 వరకు మండలం లోని మహేశ్వరం గ్రామంలో ఉన్న శివాని పబ్లిక్ స్కూల్ లో మూడు రోజుల పాటు జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ ను నిర్వహించనున్నట్లు వరంగల్ డీఈవో జ్ఞానేశ్వర్ ప్రకటన లో తెలిపారు. జిల్లాస్థాయి సైన్స్‌ఫెయిర్ ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. ఇందుకోసం అన్నిఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ, సృజనాత్మకతను పెంపొందించేందుకు సైన్స్‌ఫెయిర్ దోహదపడుతుందని. ప్రస్తుత సొసైటీకి అవసరమైన ఎగ్జిబిట్లను సైంటిఫిక్ ఆలోచనతో రూపొందించాలని సూచించారు. సైన్స్ ఎగ్జిబిట్లను ప్రదర్శించబోయే విద్యార్థులు 26న సైన్స్ ఫెయిర్ ప్రాంగణంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. 500 వరకు ఎగ్జిబిట్లు ప్రదర్శించే అవకాశం ఉందని, వరంగల్ జిల్లాలోని 13 మండలాల నుంచి సుమారు 5వేల మంది విద్యార్థులు ప్రదర్శనను వీక్షించేందుకు వస్తారని తెలిపారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వరంగల్ డీఈవో కోరారు.

### కుంగ్ ఫులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను

### అభినందించిన స్థానిక సీఐ ప్రవీణ్ కుమార్




ధర్మసాగర్ నవంబర్ 25 (మేజర్ న్యూస్)ధర్మసాగర్ మండల కేంద్రంలోని సెయింట్ ఆంథోని ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు కుంగ్ఫులో ప్రతిభ కనబరిచినందుకుగాను సీఐ ప్రవీణ్ కుమార్ విద్యార్థులను అభినందించారు. సోమవారం జాతీయస్థాయి ఓపెన్ టు ఆల్ మార్షల్ కరాటే ఛాంపియన్షిప్ ను సాధించిన విద్యార్థులు మరింత ముందుకు వెళ్లాలని ఆయన వారిని అభినందించారు. అండర్ 14 స్పారింగ్ విభాగంలో ఆర్ సందీప్ కౌశిక్ లు గోల్డ్ మెడల్ సాధించగా జి ఈశ్వర్, అభినవులు సిల్వర్ మెడల్ , సుమిత్ బ్రాంజ్ మెడలను సాధించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు. పాఠశాలలోని వ్యాయామ ఉపాధ్యాయిని దామర మేరీ ఆధ్వర్యంలో విద్యార్థులు కుంఫులో శిక్షణ పొందినట్లు తెలిపారు. సిస్టర్ ఎలిజబెత్ రాణి ఈరోజు ఉదయం సర్కిల్ ఇన్స్పెక్టర్ అయినా ప్రవీణ్ కుమారును విద్యార్థులను కల్పించగా వారి ప్రతిభ పాటవాలను వినివిద్యార్థులను అభినందించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దామెరమేరి సిస్టర్ ఎలిజబెత్ రాణి, ఎస్ఐ జానీ పాషా, సిస్టర్ రాజమణి, సిస్టర్ ఫాతిమారాణి తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా విద్యార్థులకు పోలీసుల అవగాహన కార్యక్రమం




### ధర్మసాగర్ సిఐ ప్రవీణ్ కుమార్

ధర్మసాగర్ నవంబర్ 25 (మేజర్ న్యూస్)బీ విద్యార్థిని విద్యార్థులు సైబర్ క్రైమ్ పై అవగాహన కలిగి ఉండాలని స్థానిక సీఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామ శివారులోని కస్తూర్బా పాఠశాలలో సోమవారం విద్యార్థులతో సైబర్ క్రైమ్ పై, మహిళా భద్రత 100 డయల్ ,మత్తు పదార్థాల గురించి అవగాహన సదస్సును నిర్వహించారు. నిరక్షరాస్యులైన తల్లిదండ్రులను చైతన్యం చేయడానికి సైబర్ క్రైమ్ పై 1930కు ఫోన్ చేయాల్సిందిగా సిఐ విద్యార్థులకు తెలియజేశారు. తల్లిదండ్రులు ఎక్కడో దూరంలో ఉంటారని మీరంతా రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుకుంటున్నప్పటికీ మీరు మీ గ్రామాలకు వెళ్ళినప్పుడు 1930 గురించి తల్లిదండ్రులకు ఇలాంటి విషయాలు తెలియచేయాలని ఆయన తెలిపారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై మనకు షీటీం ఉందని షీ టీం తో పాటు ప్రభుత్వం టీఎస్ పోలీస్ డాట్ ఓ ఆర్ జి కింద క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసుకుని మీ ప్రయాణాల్లో ఇలాంటి అభద్రతలకు లోను కాకుండా ఉంటారన్న విషయాన్ని విద్యార్థులకు సిఐ తెలియజేశారు. విద్యార్థులు గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి చదువులపై శ్రద్ధ పెట్టి ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆయన కోరారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన విద్యార్థులు ఒకే మనస్తత్వానికి చెందిన వారు కాకుండా విభిన్న మనస్ తత్వాలు కలిగి ఉంటారని అయితే పాఠశాలలో అందరూ ఒకరికొకరు స్నేహభావంతో ఉండాలని ఆయన సూచించారు. విద్యార్థులతో పాటు ఆయా తరగతుల ఉపాధ్యాయులతో మమేకమై చదువులపై మీకున్న సందేహాలను తీర్చుకోవడంతో పాటు సమాజం గురించి తెలుసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అన్ని విషయాలపై అవగాహన కల్పించేందుకు ప్రయత్నిస్తారని అయితే మీ భవిష్యత్తు దృశ్య ఏది ఎప్పుడు చెప్పాలో ఉపాధ్యాయులు బోధిస్తారని అన్నారు. తమ ప్రత్యేకంగా మీకు బోధించాల్సిన అంశం సమాజంపై జరుగుతున్న అభద్రతలపై ఎలా అప్రమత్తంగా ఉండాలో నేర్పించడానికి ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సలీం, నరేష్, శ్రీనివాస్, కుమారస్వామి లతోపాటు పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రేస్ రైతు వ్యతిరేఖ విధానాలను బిఆర్ఎస్ సహించదు



### -మానుకోట మహా ధర్నాకు భారీగా

### తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

### -బి ఆర్ యస్ జిల్లా నాయకులు వొలాద్రి మల్లారెడ్డి

దంతాలపల్లి నవంబర్ 24 (సూర్య మేజర్ న్యూస్): సోమవారం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మానుకోట మహా ధర్నాకు దంతాలపల్లి మండల నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఒల్లాద్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో తరలి వెళ్లారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లగచర్ల రైతుల ఘటనలను నిరసిస్తూ భారతీయ రాష్ట్ర సమితి ఏర్పాటు చేసిన ధర్నాకు దంతాలపల్లి మండలం నుంచి బిఆర్ఎస్ శ్రేణులతో భారీగా తరలి వెళ్లినట్లు తెలియజేశారు ఈ సందర్భంగా డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయకును కలిసినట్లు తెలియజేశారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను గిరిజన వ్యతిరేక విధానాలను అవలంబిస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వారన్నారు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా దాటేస్తుందని ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ ఎంపిటిసి దుబ్బకుల వెంకన్న,మల్లం లింగన్న వెంకట్ రెడ్డి,దుబ్బకులా అవిలయ్య,రామకృష్ణ, రమేష్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## బాధితులను పరామర్శించిన నునావత్ రమేష్



గూడూరు నవంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): మండల గ్రామ పంచాయతీ చంద్రుగూడేం నివాసి మహ్మద్.ఆంకుష్ కాళ్ళకు గాయం అయి అనారోగ్యంతో బాదపడ్తుండగా మాజీ ఎంపీపీ సర్పంచ్ ఎన్ రమేష్ అక్కడికి వేళ్ళి వారి అరోగ్య పరిస్థితి తేలుసుకోని మనోధయాన్ని కల్పించారు అనంతరంప గూడూర్ వాసి దానబోయిన.రాజు గారి సతిమణి రమ్య అనారోగ్యం తో బాదపడ్తుండగా అక్కడికి వేళ్ళి వారి అరోగ్య పరిస్థితి తేల్సుకోని, నాంచారి వేంకన్న అనారోగ్యంతో బాదపడ్తుండగా వారి వద్ద కు వేళ్ళి అరోగ్య పరిస్థితి తేల్సుకోని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు.

## నూతన ఉపాధ్యాయుడు వెంకన్నకు ఘన సన్మానం



నెల్లి కుదురునవంబర్ 24 మేజర్ న్యూస్(సూర్య) ఇటీవల నూతన ఉపాధ్యాయులనియామకాలలో మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యను అభ్యసించిన ఉడుత వెంకన్న ఉపాధ్యాయునిగా ఎంపిక కావడం చాలా సంతోషకరమని 1998- 99 పదవ తరగతి స్నేహితులు ఆదివారం వెంకన్నకు ఘనంగా పుష్పగుచ్చాలు ఇచ్చి,శాలువాలుకప్పిసత్కరించారు. తమ స్నేహితులలో ఒకరు ఉపాధ్యాయవృత్తికి ఎంపిక కావడంమాకు చాలా గర్వంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలోరామరాజు సమ్మయ్య, యాసంవెంకటేశ్వర్లు, వెంకన్న,సురేష్, ఉపేందర్,శ్రీ పాల్, మురళి,అంబేద్కర్, వీరారెడ్డి,భవాని ప్రసాద్,శ్రీమతి, మహేశ్వరి,సుజాత,భగత్,బొడ్డు రవి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సంతకం ఫోర్జరీ పై స్పందించని కార్యదర్శి

నర్సంపేట, నవంబర్ 25,సూర్య మేజర్ న్యూస్:తన సంతకం ఫోర్జరీ అయిందని తెలిసిన పట్టించుకోవడం లేదు కార్యదర్శి మధు. ఫోర్జరీ అయిందని దృవీకారించారు కానీ పోలీసు స్టేషను లో కానీ ఉన్నతాధికారుల వద్ద కానీ ఫిర్యాదు చేయలేదు.ఆయన సంతకం ఫోర్జరీ కావడం ఆయనే చెప్పడం ఒకింత ఆశ్చర్యమే అయిన పంచాయతీ రాజ్ శాఖ అధికారులు కదా.నకిలీ స్టాంపులు సృష్టించి,సంతకాలు ఫోర్జరీ చేసిన పట్టింపు లేకుండా ఉంటున్నారు అంటే లోగుట్టు ఏమైనా జరిగిందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఇదే విషయమై కార్యదర్శి మధు వివరణ కోరగా కేసు పెడితే రాజకీయ ప్రమేయం మూలంగా చర్యలకు ఆస్కారం ఉండదని,పట్టించుకోరని చెప్పడం గమనార్హం.

# ప్రజా సమస్యల పరిష్కారం పై శ్రద్ధ వహించండి

### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే
### బల్దియా ప్రధాన కార్యాలయంలో
### (గ్రీవెన్స్)ప్రజావాణి కార్యక్రమం
### వినతులు స్వీకరించిన కమిషనర్

వరంగల్ టౌన్, నవంబర్ 25 , మేజర్ న్యూస్ సూర్య, ప్రజా సమస్యల పరిష్కారం పై శ్రద్ధ వహించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రధాన కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని వివిధ సంబంధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ మాట్లాడుతూ ఇటీవల ముఖ్యమంత్రి నగర పర్యటన సందర్భంగా అధికారులు చిత్తశుద్ధి తో విధులు నిర్వహించి విజయవంతం చేశారని అభినందించారు. సర్వే కు సంబంధించిన సమాచార నమోదుకు ఆపరేటర్ లను అందుబాటులో ఉండేలా చూడాలని అదనపు కమిషనర్ ను ఆదేశించారు.



కార్యక్రమం లో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర ,సి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజా రెడ్డి, హెచ్ ఓ రమేష్ బయలజిస్ట్ మాధవ రెడ్డి డి ఎఫ్ ఓ శంకర్ లింగం సెక్రటరీ అలివేలు ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ,డిప్యూటీ కమిషనర్ లు కృష్ణారెడ్డి, ప్రసన్న రాణి ,ఎం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు .

## కుంగ్ ఫూ లో ప్రతిభ కనబరిచిన సెయింట్ ఆంటోనీ హైస్కూల్ విద్యార్థులు



హనుమకొండ, జనవరి 25 మేజర్ న్యూస్ సూర్య తొమ్మిదవ నేషనల్ లెవెల్ ఓపెన్ టు ఆల్ మార్షల్ ఆర్ట్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు ఆదివారం కాజిపేట్ న్యూ పారడైజ్ ఫంక్షన్ హాల్ లో కరాటే గ్రాండ్ మాస్టర్ ధనరాజ్ ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించారు. పోటీల్లో ధర్మసాగర్ సెయింట్ అంతోని హైస్కూల్ విద్యార్థులు. కుంగ్ ఫూ కరాటే లో ప్రతిభ కనబరిచరు చదువుతోపాటు క్రీడలలో కూడా. తమ అత్యుత్తమ ప్రతిభ కనబరచి. అండర్ 14 స్పారింగ్ విభాగంలో. ఆర్ సందీప్ ఈ కౌశిక్ గోల్డ్ మెడల్, జి. ఈశ్వర్, ఈ. అభినవ్ సిల్వర్ మెడల్, ఈ. సుమిత్ బ్రాంచ్ మెడల్ సాధించారు, సెయింట్ అంతోని హైస్కూల్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ దామెర మేరీ. ఆధ్వర్యంలో విద్యార్థులు కుంగ్ ఫూ లో శిక్షణ పొందడం జరిగింది. బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను కోచ్ దామెర మేరి నీ స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఎలిజబెత్ రాణి. అభినందించదరు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



## సామూహిక సత్యనారాయణ వ్రతంతో పాటు సామూహిక వివాహ రజతోత్సవ వేడుకలు




ధర్మసాగర్ నవంబర్ 25 (మేజర్ న్యూస్) ఇగ్నైటెడ్ మైండ్ సంస్థలో 20 సంవత్సరాల దంపత్య జీవితం పూర్తి చేసుకున్న 11 జంటలను గుర్తించి కార్తీక మాసం సందర్భంగా సామూహిక వివాహ రజతోత్సవ వేడుకలను జరిపించారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంగళమురళి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. 25 సంవత్సరాల దాంపత్యంలో ఎదుర్కొన్న అనేక సవాళ్లు, విజయాలు, భావోద్వేగాలు, భవిష్యత్తుకు పునాది వేస్తాయని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి సంస్థ అధ్యక్షులు రావు శ్రీధర్ అధ్యక్షత వహించగా ధర్మ ప్రకాష్, మోహన్ కిరణ్, విజయ భాస్కర్ రెడ్డి, జగదీశ్వర్, సురేష్, మధు, అశోక్ నర్సింగరావు, మహేశ్వర్ పాల్గొన్నారు

## కేటీఆర్ ను కలిసిన బెజ్జం రమేష్



గూడూరు నవంబర్ 25 మేజర్ న్యూస్( సూర్య ):మహబూబాబాద్ జిల్లాలో సోమవారం జరిగిన మహాధర్నా కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం రమేష్ మహా ధర్నాలో పాల్గొని కేటీఆర్ ను కలిశారు.

## హనుమకొండ ఆర్యవైశ్య కార్యవర్గ ఎన్నిక

### -ఉపాధ్యక్షులుగా న్యాయవాది తాటికొండ కృష్ణమూర్తి



వరంగల్ లీగల్: నవంబర్ 25 :మేజర్ న్యూస్ (సూర్య )హనుమకొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ఎన్నికలు సోమవారం నిర్వహించారు.భీమారం లోని ఓ ప్రైవేటు వేడుకల మందిరంలో జరిగిన ఎన్నికలలో జిల్లా అధ్యక్షులుగా తోట సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా దొడ్డ మోహన్ రావు, కోశాధికారిగా శ్రీరామ్ రవీందర్ , ఉపాధ్యక్షులుగా న్యాయవాది తాటికొండ కృష్ణమూర్తి ఎన్నిక కాగా, మిగతా కార్యవర్గాన్ని కూడా ఎన్నుకున్నారు. ఈ క్రమంలో ఆర్యవైశ్య పేద వర్గాల న్యాయ సంబంధిత సమస్యలు ఉన్నట్లయితే వారికి పూర్తిగా ఉచితంగా న్యాయ సహాయం అందించడానికి 23 మంది న్యాయవాద సభ్యులతో లీగల్ సెల్ ఏర్పాటు చేశారు. సీనియర్ న్యాయవాది భూపతి శంకర్ ఆర్యవైశ్య లీగల్ సెల్ చైర్మన్ గా, సీనియర్ న్యాయవాదులు శ్రీమతి రత్న మంజుల, మద్ది బిక్షపతి గార్లు కో చైర్మన్లుగా ఎన్నికయ్యారు. పదవులు స్వీకరించిన వారిని పలువురు ఆర్యవైశ్య సంఘం సభ్యులు సత్కరించి, అభినందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ఆర్య వైశ్యులు అన్ని సంక్షేమ కార్యక్రమాలలో విరివిగా పాల్గొంటూ, దానధర్మాలలో ముందుంటూ, సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, మొదటిసారిగా ఏర్పడిన హనుమకొండ జిల్లా ఆర్యవైశ్య నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ సంఘం అభివృద్ధికి పలు సూచనలు చేశారు. వరంగల్ జిల్లాలో ఆర్యవైశ్యులచే వేద పాఠశాల నిర్మాణంలో ఉందని, ఉచితంగా నిర్వహింపబడే వేదపాఠశాలలో తమ పిల్లల్ని చేర్పించాలని ఈ సందర్భంగా హాజరైన ఆర్యవైశ్య సంఘం సభ్యులను కోరారు.

# వంగపల్లి లో రాష్ట్ర రైతు సంఘం జిల్లా మహాసభలు






## పంటల మద్దతు ధరకై ఉద్యమాలను ఉధృతం చేద్దాం రైతులకు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ పిలుపు

కమలాపూర్ నవంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య :- రైతులు పండిస్తున్న అన్ని పంటలకు ప్రభుత్వాలు మద్దతు ధర కల్పించడం లేదని రైతులు కలిసికట్టుగా మద్దతు ధర లభించే వరకు ఉద్యమాలు చేయాలని మీతో పాటుగా తాము కూడా పెద్ద ఎత్తున ఉద్యమాలను నడిపిస్తామని, అందుకు రైతులందరూ ముందుకు రావాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ పిలుపునిచ్చారు.హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామంలో మెట్టు శ్యాంసుందర్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మూడవ జిల్లా మహాసభలు జరిగాయి. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన పశ్య పద్మ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని కార్పొరేట్ శక్తులకు మేలు చేసే విధంగా నల్ల చట్టాలు తెచ్చి రైతులను నిండా ముంచే ప్రయత్నం చేసిందని రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి చట్టాలు చేసిన రైతులందరూ కలిసికట్టుగా వాటిని ప్రతిఘటించాలన్నారు. కార్పొరేట్ శక్తులకు లాభం చేకూరే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని దానివల్ల పేద మధ్యతరగతి రైతులు ఎన్నో విధాలుగా నష్టపోతున్నారని, రైతులు ఎంత కష్టపడినా ఫలితం మాత్రం లభించట్లేదని రైతులు పండించిన అన్ని పంటలకు ఖర్చులు పోను 50% అదనంగా జోడించి మద్దతు ధర కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తుందని దాంతోపాటు దొడ్డు వడ్లకు కూడా 500 రూపాయల బోనస్ ప్రకటించాలని కోరారు. కౌలు రైతులను గుర్తించి వారికి కూడా రైతులకు సాధారణంగా వర్తించే అన్ని పథకాలను వర్తింపజేయాలని అందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, రైతులకు అవసరమయ్యే విత్తనాలు ఎరువులు క్రిమిసంహారక మందులు యంత్రాలు సబ్సిడీలో అందించి రైతులకు కొంతమేర సాయం అందించాలని దాంతో పాటుగా శీతల గిడ్డంగులను ఏర్పాటు చేసి పంటలకు మద్దతు ధర వచ్చేవరకు అందులో నిలువచేసి మద్దతు ధర లభించిన తర్వాత అమ్ముకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. నగరాలకు ఆనుకొని ఉన్న గ్రామాలను గుర్తించి ఆయా గ్రామాలలో కూరగాయలు, పండ్ల తోటల పెంపకం పై రైతులకు అవగాహన కల్పించి ప్రోత్సాహకాలు అందించి ఎక్కువ విస్తీర్ణంలో ఈ పంటలు సాగయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడంలో విఫలమైందని వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయాలని అలాగే రైతులకు సబ్సిడీలో విత్తనాలు ఎరువులు యంత్రాలు అందించాలని పంటల బీమాను అమలు చేయాలని పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చూడాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ కోరారు.ఈ మహాసభలలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా నకిర్త ఓదెలు కార్యదర్శిగా ఉట్కూరు రాములు వీరితోపాటుగా కొంగల రామచంద్ర రెడ్డి, గొట్టేముక్కల మనోహర్ రావు మెట్టు శ్యాంసుందర్ రెడ్డి, ఇసంపల్లి శంకర్, మునగాల ఐలయ్య బాలరాజ్, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, జక్కు రాజు గౌడ్, మంచాల రమాదేవి, మునగాల బిక్షపతి, దర్మల రామ్మూర్తి, చిగురు రవి, శంకర్, మహేందర్, ఐలయ్య, బాలరాజ్, ఇల్లందుల రాములు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ మహాధర్నాకు భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



దేవరుప్పుల నవంబర్ 25 (మేజర్ న్యూస్ సూర్య):లగచర్లలో దళిత, గిరిజన రైతులపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును నిరసిస్తూ మహబూబాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ నేడు తలపెట్టినున్న మహాధర్నాకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతున్న నేపథ్యంలో సోమవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల పార్టీ నాయకులు బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం విజయవంతం చేయడానికి భారీగా తరలిన బీఆర్ఎస్ నాయకులు మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం ప్రధాన కార్యదర్శి చింత రవి మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్ నాయక్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ నాయకులు సీనియర్ నాయకులు ఆలకుంట్ల యాదగిరి అనంతోజు కృష్ణమూర్తి కూతాటి నర్సింహులు శీల తిరుమలేష్ గండిపెల్లి యాకయ్య నీలారపు వేణు బానోతు రాజన్న నాయక్ గేమా నాయక్ దేవా నాయక్ వంగ అర్జున్ లావుడియా ఉపేందర్ గడ్డం రాజు బానోతు నవీన్ నాయక్ ఆలకుంట్ల వెంకన్న మంగ్యా నాయక్ దేవరాజ్ పానుగంటి కృష్ణ గంగారపు అరుణ్ జోగు ప్రదీప్ బీఆర్ఎస్ బంజారా నాయకులు మండల పార్టీ నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు ప్రారంభించాలని ధర్నా

నర్సంపేట, నవంబర్ 25,సూర్య మేజర్ న్యూస్:వడ్ల కొనుగోలు ప్రారంభించాలని సిపిఎం(ఎంఎల్) జిల్లా నాయకులు మోడం మల్లేశం డిమాండ్ చేశారు.పట్టణ కేంద్రంలో ఉన్న గ్రెయిన్ మార్కెట్ లో రైతులతో కలిసి వడ్ల కొనుగోలు కై మార్కెట్ గేట్ కు తాళం వేసి ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్లు వచ్చి మార్కెట్ లో నిండా ఉన్నాయని కానీ ఇంతవరకు వడ్ల కొనుగోలు ప్రారంభించలేదు అని అన్నారు. త్వరగా ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.

## జర్నలిస్టు సాగర్ త్వరగా కోలుకోవాలి

### ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు



వరంగల్ టౌన్, నవంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య,అనారోగ్యంతో బాధపడుతూ ఎంజీఎం హాస్పిటల్లో చికిత్స పొందుతున్న జర్నలిస్టు ఆడేపు సాగర్ ను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు పరామర్శించారు. జర్నలిస్టు సాగర్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. సాగర్ ఆరోగ్య పరిస్థితులపై ఎంజీఎం వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రెస్ క్లబ్ తరపున ఆర్థిక సాయం అందజేశారు. ప్రెస్ క్లబ్ అధ్యకుల వెంట ప్రెస్ క్లబ్ సభ్యులు నయీం, కమటం వేణు గోపాల్, నన్నపనేని భరత్, ఐజేయు వరంగల్ సెక్రటరీ మట్ట దుర్గాప్రసాద్, సీనియర్ జర్నలిస్టు పెరుమాండ్ల మధు, టీ.ఎస్.జే.ఎఫ్ యూనియన్ వరంగల్ ఉపాధ్యక్షులు కందికొండ గంగరాజు, నాగపురి నాగరాజు, తూర్పు జర్నలిస్టులు శివ, ప్రకాష్, అజయ్, అశోక్, యుగంధర్, చైతన్య, హరి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యా మీరు తలుచుకుంటే మాకు పట్టాలొస్తాయి పేదలను ఆదుకోండి



ధర్మసాగర్ నవంబర్ 25 (మేజర్ న్యూస్)బీ ధర్మసాగర్ మండలం దేవునూరు ముప్పారం గ్రామాల రైతులు ఆందోళనకు గురవుతున్నామని మీరు తలుచుకుంటే మా బ్రతుకులు బాగుపడతాయని ఆయా గ్రామాల లబ్ధిదారులు కడియం శ్రీహరికి విన్నవించుకుంటున్నారు. దేవునూరు గుట్టలోని 3950 ఎకరాలు, లేదా 3750 ఎకరాల భూమి మాది అంటున్న ఫారెస్ట్ అధికారులు వారి సరిహద్దులు పెట్టుకున్న మాకు మిగులు భూమి ఉంటుందని అంటున్నారు. దీంతోపాటు గ్రామాల్లోని సీలింగ్ భూములు సైతం అనేకం ఉన్నాయని వారంటున్నారు. గ్రామంలోని రైతులను మా తాతలకాలం నుండి భూముల్లో కష్టపడి రాళ్లు తొలగించుకొని ముండ్ల తుప్పలు తొలగించుకొని వ్యవసాయం చేస్తుండగా ఇప్పుడు సరిహద్దుల పేరుతో మా భూములు కావని ఫారెస్ట్ వారు అంటున్నారని ఈ విషయమై ఎంపీ కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మీరు తలుచుకుంటేనే మా భూములు మాకు వస్తాయని అంటున్నారు. గతంలో 20 సంవత్సరాలు నుండి మేము సాగు చేసుకుంటున్నామని ఆ సాగు భూముల్లో నేటికీ పంటలు వేసి ఉన్నాయని పంటలు వేసి ఉన్న భూములు సర్వేనెంబర్ వేరని అనడంతో మాకు ఆందోళనగా ఉందని అంటున్నారు. రాజకీయ లబ్ధి ఎవరికి ఎలా ఉన్నా మాకు మా భూమి వచ్చేలా మీరు అండగా ఉంటేనే మా భూమి మాకు దక్కుతాయని వారు అంటున్నారు. దేవనూరు ముప్పారం గ్రామంలకు చెందిన రైతులు గతం నుండి నేటి వరకు చేసుకున్న వ్యవసాయ భూముల సర్వే నంబర్లు 531, 536లో ఉన్నాయని ముప్పారం సంబంధించిన భూములు సర్వే నంబర్లు 213, 2014లో ఉన్నాయని అంటున్నారు. ఈ భూములను ఎలాంటి అనుమతులు లేకుండానే ఫారెస్ట్ వారు స్వాధీన పరుచుకునే ప్రయత్నంలో ఉన్నారని అందుకోసమే ఈ సర్వే చేస్తున్నారని పలువురు అంటుండగా మాకు ఆందోళనగా ఉందంటున్నారు. గతంలో నాలుగు సార్లు కలెక్టర్ స్థాయి వ్యక్తులు ఉమ్మడి సర్వే చేసినప్పటికీ ఫారెస్ట్ వారు వినకపోవడం శోచనీయంగా ఉందని అంటున్నారు. ఎమ్మెల్యేలు మిగులు భూములను ఎవరికైనా ఇవ్వచ్చని అనుకుంటున్నారని అంటున్నారు. అయితే భూములపై సర్వేకొస్తున్న అధికారులు రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులు ఈ భూములపై ట్రెంచ్ లు ఏర్పాటు చేశారని అన్నారు. ఈ హద్దులను ఎప్పుడో నిర్ణయించారని ఈ నిర్ణయాలు ప్రతిసారి కోర్టులో సవాలుగా కేసులు వేస్తూ కాలయాపన చేస్తున్నారని ఈసారి అలాంటివి జరగకుండా కడియం శ్రీహరి చేసుకోవాలని లబ్ధిదారులు కొడుతున్నారు. రాజు కలుసుకుంటే దెబ్బల కు కరువా అయ్యా పేదవారికో న్యాయం ఉన్నవారికో న్యాయం చేయకుండా పేదవారిని మీరు అక్కున చేర్చుకుంటారని ఆశిస్తూ మీకు విన్నవించుకుంటున్నామని తెలిపారు.

# పది ఫలితాల్లో జిల్లాను అగ్రగామిగా నిలపాలి




### ప్రభుత్వ పాఠశాలల పనితీరు చూపించాలి

### జిల్లా విద్యాశాఖాధికారి డా. రవీందర్ రెడ్డి

డోర్నకల్ నవంబర్ 25: మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ జిల్లా పరిధిలోని కోన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లావిద్యాశాఖాధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు.రాజోల్, బలపాల మరియు కే.జి.బి.వి డోర్నకల్ ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ నిర్మాణానికి అత్యంతమౌలికమైన మార్గం విద్య అని ఇందులో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని, ఉపాధ్యాయులందరూ సమిష్టిగా కృషి చేసి జిల్లాలోని విద్యార్థులలో కనీస సామర్థ్యాలు సాధించే విధంగా చేయాలని, ప్రతి పిల్లవాడు ఇంగ్లీషు లో మాట్లాడే విధంగా కృషి చేయాలని,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను గ్లోబల్ లీడర్లుగా తయారు చేయాలని,10 వ తరగతి విద్యార్థులు 100% పాఠశాలకు హాజరు అయ్యేట్లు చూడాలని,విద్యార్థులను సమూహాలుగా విభజించి ప్రతి సమూహంలో తెలివైన, వెనుకబడిన పిల్లవాడు ఉండేట్లు చూడాలని, 10వ తరగతి పిల్లలలో ఒకరిని ఒక టాపిక్ నేర్చుకొని మిగతా పిల్లలకు నేర్పించేవిధంగా పిల్లలను ప్రోత్సహించాలని (లిటిల్ టీచర్),పిల్లలకు ఉదయాన్నే వేక్ అప్ కాల్స్ చేయాలని అన్నారు.అదే విధంగా ప్రతిరోజు ఒక సబ్జెక్టు లో ఒక చాప్టర్ నుండి స్లిప్ టెస్ట్ నిర్వహించాలని తరువాత ప్రశ్నపత్రంను అనాలిసిస్ చేయాలని చక్కగా ప్రెజెంట్ చేసే విధంగా శిక్షణ ఇవ్వాలని తెలిపారు.ప్రధానోపాధ్యాయులు కూడా స్లిప్ టెస్ట్ సమాధాన పత్రాలు పరిశీలించి ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు తగిన సూచనలు చేయవలెనని జిల్లా పరిశీలకులు వచ్చినప్పుడు చూడడానికి వీలుగా అన్ని స్లిప్ టెస్ట్ లు ఒకే నోట్ బుక్ లో ఉండేలా చూడవలెనని 10వ తరగతి పిటియం ను ప్రత్యేకంగా ఉదయం7 గంటలకు నిర్వహించాలని, స్పెషల్ క్లాసులను శ్రద్ధగా అర్థవంతంగా నిర్వహించాలని, ప్రతిరోజు పదవ తరగతి స్పెషల్ క్లాస్ లలో ప్రధానోపాధ్యాయులు కూడా ఉంటూ పర్యవేక్షణ చేయాలని, వెనుకబడిన విద్యార్థులను ఒక్కో టీచర్ ఒక్కో విద్యార్థి చొప్పున దత్తత తీసుకొని ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రతిరోజు గైర్హాజరు విద్యార్థులను పీ.డీ సహాయంతో ఇండ్లను సందర్శించి, తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు రప్పించాలని, విద్యార్థులను పేర్లతో పిలిచి వారితో అభిమానం పెంచుకోవాలని, దాతల సహకారంతో పదవ తరగతి పిల్లలకు స్టడీ మెటీరియల్స్, నోట్ బుక్స్ అందించాలని, ప్రతి పాఠశాలలో 6-9 తరగతులకు తప్పనిసరిగా లైబ్రరీ పీరియడ్ కేటాయించి విద్యార్థులలో రీడింగ్ హ్యాబిట్ పెంపొందించాలని, పాఠశాలల్లో గ్రంథాలయ వాతావరణం కల్పించాలని, మధ్యాహ్న భోజన వంట పాత్రలు ప్రతిరోజు గోరు వెచ్చని నీటితో శుభ్రపరచాలని, తాజా కూరగాయలు వాడాలి, వాటిని తప్పనిసరిగా ఉప్పు నీటితో శుభ్రపరచాలని, వంట వారు హెయిర్ క్యాప్ ధరించాలని, వంట చేసే ప్రదేశం మరియు భోజనం చేసే ప్రదేశంను పరిశుభ్రంగా ఉంచాలని, మధ్యాహ్న భోజనం ప్రతిరోజు ఒక ఉపాధ్యాయుడు మరియు ఇద్దరు ఉపాధ్యాయులు రుచి చూసి వారి అభిప్రాయాలను రికార్డ్ చేయాలని చెప్పారు. కెజివిబి/వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులు ఉదయం బ్రేక్ఫాస్ట్, మధ్యాహ్నం లంచ్, సాయంత్రం డిన్నర్ సమయాలలో పరిశుభ్రత పాటించాలి అన్నారు.

# శ్రీ హాథిరాం బావాజీ ఆధ్యాత్మిక బంజారాల ధార్మిక వ్యాప్తికి కృషి: మాజీ ఎంపీ సీతారాం నాయక్



జఫర్ గడ్, నవంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: శ్రీ హాథిరాం బావాజీ బంజారాల ధార్మిక వ్యాప్తి కృషి చేస్తానని మాజీ ఎంపీ సీతారాం నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో లోకావత్ రవీంద్ర నాయక్ ఏర్పాటు చేయిస్తున్న హనుమాన్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడి హక్కుల ఆధ్యాత్మిక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారుసింధు నాగరికత కాలం నుంచి బంజారా సమాజం అనేక వైశిష్ట్యాలను అభివృద్ధి చేసింది. సంస్కృతి, సంప్రదాయాలు, మౌఖిక సాహిత్యం, ఆధ్యాత్మిక వారసత్వం కాలగర్భంలో అనేక కారణాల వల్ల మరుగున పడడం గమనార్హం. ప్రత్యేకంగా, ఆధ్యాత్మిక గురువులు మరియు వీర యోధుల చరిత్ర సరైన స్థాయిలో రికార్డు చేయబడకపోవడం బాధాకరం.లోపం ఎవరిది అయినా, బంజారాలకు సమాజంలో సరియైన స్థానం లభించక వారు మతమార్పిడుల వైపు దారి మొగ్గుతున్నారు.బంజారాల ఆధ్యాత్మికతను కొనసాగించేందుకు సంతులు, సాధువులు, కళాకారులు ఆత్మవిశ్వాసంతో కృషి చేస్తున్నా, ఆదరణ కరువు అవుతుంది.దీనిని దృష్టిలో ఉంచుకుని, బంజారాల విలక్షణమైన ఆధ్యాత్మికతను ప్రచారం చేసి, పరిరక్షించేందుకు సమయత్వం అవుతున్నట్లు అని తెలిపారు ఈ కార్యక్రమంలో

**విగ్రహ దాత లకావత్ రవీందర్ నాయక్ బిల్డర్**

బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీఎన్ నాయక్ రిటైర్డ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చందు నాయక్ ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు భానోత్ వెంకన్న నాయక్ లో మాజీ జెడ్పిటిసి సత్తెమ్మ బిక్షపతి నాయక్ భూక్యా శ్రావణ్ నాయక్ సాంబయ్య నాయక్ సోమ్లా నాయక్

# అట్టహాసంగా చాకలి ఐలమ్మ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం




దేవరుప్పుల (పాలకుర్తి) నవంబర్ 25 (మేజర్ న్యూస్ సూర్య):పాలకుర్తి మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం సోమవారం మార్కెట్ యార్డు ప్రాంగణంలో అట్టహాసంగా జరిగింది. నూతనంగా నియమితులైన చైర్మన్ లావుడియా మంజుల భాస్కర్, వైపు చైర్మన్ అనుముల మల్లారెడ్డి, 12 మంది డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచంద్రు నాయక్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ పాలకుర్తి కాంగ్రెస్ మండల అధ్యక్షులు గిరగాని కుమార స్వామి దేవరుప్పుల అధ్యక్షులు నల్ల శ్రీరామ్ కొడకండ్ల అధ్యక్షులు సురేష్ నాయక్ కార్యదర్శి బైరు భార్గవ్ ఏఎంసీ తొర్రూర్ చెర్మెన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి ఏఎంసీ కొడకండ్ల మాజీ చెర్మెన్ ఎర్రబెల్లి రాఘవరావు పాలకుర్తి పిఏసిఎస్ మాజీ చెర్మెన్ అడ్డూరి రవీందర్ రావు మహిళా కమిషనర్ సభ్యురాలు చిట్యాల శ్వేత ఎస్సీ ఎస్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు గాదెపాక భాస్కర్ భాస్కర్ నాయక్ ఐలేష్ యాదవ్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దరావత్ రాజేష్ నాయక్ యూత్ ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి నియోజకవర్గానికి చెందిన పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# తొలి ఏడాది కాంగ్రెస్ ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి

## వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం



వర్ధన్నపేట,25నవంబర్(మేజర్ న్యూస్ సూర్య)తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో సాగుతున్న ప్రజాపాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికి సంక్షేమ ఫలాలు అందుతాయన్న నమ్మకాన్ని పేద,మధ్యతరగతి ప్రజల్లో భరోసా కల్పించిందన్నారు.ఏడాది ప్రజా పాలనలో రెండు లక్షల రైతుల రుణమాఫీ,200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్,మహిళలపై ఆర్థికంగా వంట గ్యాస్ సిలిండర్ ధర భారం అవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం 500 రూపాయలను అందిస్తుందని చెప్పారు.పేద మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ వైద్య చికిత్సను ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పది లక్షల రూపాయల ఇన్సూరెన్స్ ను,రైతులకు సన్న వడ్లకు 500 రూపాయలను బోనస్ గా అందజేస్తున్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ నియామకాలు చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందన్నారు రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ తొలి ఏడాదిలో ప్రజా ప్రభుత్వం పాలన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. డిసెంబర్ 9వ తేదీన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రారంభించడం ఉద్యమ ఆకాంక్షలను గౌరవించేందుకు రేవంత్ సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని ఉద్యమకారులు,మేధావులు స్వాగతిస్తున్నారు .డిసెంబర్ 1 వ తేదీ నుంచి 9 వ తేదీ వరకు రాష్ట్రమంతటా పండుగ వాతావరణం లో జరిగే ప్రజా పాలన విజయోత్సవ సంబరాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రజల మౌలిక అవసరాల కోసం చేసే పోరాటంలో అందరూ కలిసి రావాలి

## మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు విద్యాపాక రవీందర్



వర్ధన్నపేట 25నవంబర్(మేజర్ న్యూస్ సూర్య) ప్రజల కనీస అవసరాలు అయినా మౌలిక వసతుల కోసం చేసే ప్రతి పోరాటంలో ప్రజా సంఘాలు సామాజిక వాదులు అందరూ కలిసి ఉద్యమించాలని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్ అన్నారు.సోమవారం హనుమకొండ ఏకశిలా పార్కు వద్ద ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల మౌలిక అవసరాలైన విద్య,వైద్యం,ఉపాధి కల్పన,ప్రతి నిరుపేద కుటుంబానికి ఎకరం భూమి,200 గజాలలో ఇంటి నిర్మాణం కోసం ఏర్పాటుచేసిన ధర్నా కార్యక్రమానికి హాజరై మాదిగల ఐక్య సంక్షేమ సంఘం తరపున రాష్ట్ర నాయకులు జన్ను రాములు మారపల్లి ఎల్లయ్య లతో కలిసి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నప్పటికీ నేటికీ కూడా ఇండ్లు,గుంట భూమి లేని అటువంటి అనేకమంది ఎస్సీ,ఎస్టీ,బీసీలలో,ఓసీలలో కూడా ఉన్నారని,వారందరికీ ఇంటి నిర్మాణం చేపట్టిన రోజే నిజమైన స్వాతంత్రం వచ్చినట్టు అని వారన్నారు. విద్య,వైద్యంలో ఏరోజైతే కార్పోరేట్ వ్యవస్థలో, రాజకీయ నాయకులు వ్యాపారాలు మొదలుపెట్టారో అప్పటినుండి ప్రజల యొక్క జీవన ప్రమాణాలు చాలా ఇబ్బందులకు గురయ్యాయని, పాలకులే పీడించేవారుగా నేడు వ్యాపార రంగంలోకి వెళ్లిన తర్వాత పేదవారు అత్యంత పేదవారుగా, ఉన్నవారు ఇంకా ధనికులుగా మారుతున్నారు తప్ప పేదరికం నిర్మూలన అనేది జరగడం లేదు.ఇలాంటి తరుణంలో కనీస సౌకర్యాలు కల్పించే బాధ్యత ప్రభుత్వాలపైన ఉందన్నారు.ఈ ఐదు డిమాండ్ల పరిష్కారంలో ప్రజా సంఘాలు,దళిత సంఘాలు, అభ్యుదయవాదులందరూ కలిసి మౌలిక వసతులు ఏర్పాటులో ఉద్యమించాలని మిద్దెపాక రవీందర్ విజ్ఞప్తి చేశారు.వివిధ ప్రజా సంఘాలుగా న్యాయమైన డిమాండ్ల కోసం వారి వారి జెండాల వారి వారి సంఘాల ఆధ్వర్యంలో చేసే ప్రతి న్యాయమైన పోరాటంలో తాము కలిసి నడుస్తామని అందరిని కలుపుకొని పోవడం కోసమే మాదిగల ఐక్య సంక్షేమ సంఘం ఏర్పడిందని తెలిపారు.

# లింగ వివక్షత లేని సమాజాన్ని నిర్మించాలి




## మహిళల హక్కులు కల్పించడానికి సమిష్టిగా కృషి చేయాలి

## సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు అనిశెట్టి రజిత

వర్ధన్నపేట,25నవంబర్(మేజర్ న్యూస్ సూర్య)మహిళ హక్కులను కల్పించడానికి సమిష్టి కృషి అవసరమని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు,రచయిత్రి,సామజిక వేత్త అనిశెట్టి రజిత అన్నారు.సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన మహిళ లపై హింస వ్యతిరేక దినం వైట్ రిబ్బన్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ కుటుంబం నుండి ఆడ,మగ తేడా లేకుండా సమాన పరిస్థితి కల్పించాలని అన్నారు. మహిళలపై,ఆడ పిల్లల పైన జరుగుతున్న హింస, వేధింపులు,అత్యాచారాలు ప్రధాన సమస్య లని, మహిళల భద్రత మన అందరి భాధ్యత అని అన్నారు.లింగ ఆధారిత హింస కుటుంబాలలో, సమాజంలో,పనిచేసే చోట ఎక్కువ కనిపిస్తుంది అని,ఎన్నో అవరోధాలు ఎదుర్కొని మహిళలు అత్యున్నత స్థాయిలను అందుకుంటున్నారని అన్నారు.మహిళల హక్కులు నిర్వీర్యం కాకుండా చూడాలని,ప్రాథమిక హక్కులు కూడా కోల్పోతున్నారని అన్నారు.మహిళల హక్కులు కల్పించడానికి సమాజంలోని వ్యక్తులు,వ్యవస్థలు సమిష్టి కృషి,సమనవ్యయం అవసరం అని అన్నారు.సర్వోదయ సంస్థ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ మాట్లాడుతూ మహిళ హక్కులను కల్పించడమే మహిళా సంక్షేమమం అని,మౌనాన్ని వీడి గళం ఎత్తి,ఏకమైనప్పుడే సమానత్వం సాధిస్తామని అన్నారు.సమాన హక్కులు,భాగస్వామ్యంతో స్త్రీ,పురుష సమానత్వం వస్తుందని అన్నారు.కార్యక్రమంలో డాక్టర్ రామలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మహిళలో స్ఫూర్తిని ఇచ్చే విధంగా,వారి హక్కులను కాపాడేందుకు,హింసను నిర్మూలించే విధంగా నవంబర్ 25ను జరుపుకుంటున్నామన్నారు. 1960లో మీరాబెల్ సిస్టర్స్ హత్య ఆధారంగా స్త్రీ హింస వ్యతిరేక దినం -వైట్ రిబ్బన్ డే గా జరుపుకుంటున్నామని అన్నారు.1999 డిసెంబర్ 17న ఐక్య రాజ్యసమితి మహిళా హింసా వ్యతిరేకత గురించి అవగాహన కల్పించాలని అధికారికంగా తీర్మానం చేయడం జరిగిందన్నారు. వర్ధన్నపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ డెబోరా మాట్లాడుతూ నవంబర్ 25నుండి డిసెంబర్ 10వరకు 16రోజులు మహిళా క్రియాశీలక చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని, ప్రత్యేకంగా మహిళ హక్కులు,సంక్షేమం కోసం పని చేయాలని హక్కులు కాపాడతామని,హింసని వ్యతిరేకిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ప్రాజెక్ట్ సూపర్వైజర్స్ లలిత,సువర్ణ,నీరజ,మాధవిలత,సర్వో దయ సిబ్బంది ఇందిర,ఫీల్డ్ ఆఫీసర్స్ రవీందర్,అక్తర్, వాణి,నరేష్,చేరాలు,తదితరులు పాల్గొన్నారు.

# పత్తేపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రం



## ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి

తొర్రూరునవంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య) తొర్రూరు మండలంలోని పత్తేపురం గ్రామంలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు సోమవారం పిఏసిఎస్ సెంటర్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలో సన్న వరి ధాన్యానికి గ్రేట్-ఏ క్వింటాకు రూ.2320 తోపాటు మద్దతు రూ. 500 రూపాయలను అందిస్తుందన్నారు. గ్రేడ్- బి వరి ధాన్యానికి రూ.2300 రూపాయలను అందిస్తుందన్నారు. రైతులు దళారులకు దాన్యాన్ని అమ్మి మోసపోతున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులను సూచించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,కాంగ్రెస్ నాయకులు హనుమాండ్ల నరేందర్ రెడ్డి, తూనం శ్రావణ్ కుమార్, పెద్ది ప్రవీణ్, నాగిరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.